
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 8,జులై 2024 16 పేజీలు



## ప్రజా సేవలో ప్రజాప్రతినిధులే కీలకం




ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి 9లో..

# సాగదీతలు ఇంకెన్నాళ్ళు...



భువనగిరి, ప్రభాతవార్త : భూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని తహసిల్దార్ కార్యాలలలోనే ఫైల్లు మూలుగుతున్నాయి. గత నాలుగేళ్ళ క్రితం రూపుదిద్దుకున్న ధరణి పోర్టల్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని గ్రీవెన్స్ మ్యాడుల్స్ ద్వారా అనేకమంది తమ సమస్యలను విన్నవించుకున్నారు. యేండ్లు గడిచిపోతున్నా సమస్యలు పరిష్కారం నోచుకోకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఈ సమస్యలకు చెక్ పెట్టాలని నూతన ప్రభుత్వం కలెక్టర్ స్థాయిలో ఉన్న లాగింగ్‌లను తహసిల్దార్‌లకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరి రెండు పర్యాయాలు ధరణి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సమస్యల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదు.

16 లో..

- ఫలితం ఇవ్వని స్పెషల్‌డ్రైవ్
- అధికారుల వద్దనే మూలుగుతున్న ఫైల్స్
- కలెక్టర్ ఆదేశించినా తీరని సమస్యలు
- రైతులకు తప్పని ఎదురుచూపులు
- ప్రజావాణిలో గోడు వెల్లుబుచ్చుకుంటున్న బాధితులు

గత జూన్ 29న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమస్యల పరిష్కారంలో వెనుకంజలో ఉన్న యాదాద్రి జిల్లాపై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్ మిట్టల్ ప్రత్యేక దృష్టి సారించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యులపై సస్పెన్షన్ వేటు వేస్తామని మెచ్చరించినా జిల్లాలోని కొంతమంది తహసిల్దార్‌లు ఏ మాత్రం చలనం కలగకపోవడం గమనార్హం. యాదాద్రి జిల్లాలో సుమారుగా 11,500 ధరఖాస్తులు రాగా .. వాటిలో నామమాత్రంగానే పరిష్కార మార్గం చూపినట్లు తెలుస్తుంది.

## అంతా నా ఇష్టమే...
# ప్రశ్నిస్తే దాడులే



16 లో..

- దర్జాగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కబ్జా చేసిన ఘనుడు
- కబ్జాదారుడి అనుమతి ఉంటేనే ఊళ్లోకి మంచినీరు, లేదా తాళమే
- ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు
- పట్టింపులేని మిషన్ భగీరథ ,రెవెన్యూ అధికారులు

మునుగోడు, 7జులై,ప్రభాతవార్త: ఎందుకోగాని ఓ పెద్దాయన మిషన్ వాటర్ భగీరథ వాటర్ ట్యాంకు చుట్టూ ఉన్న భూమిపై కన్ను వేశాడు.ఏకంగా రోడ్డును ఆక్రమించుకొని దున్నిపారేశాడు. ఇది ప్రభుత్వ భూమి కాదు,గ్రామానికి ఎలాంటి సంబంధంలేదు ఇది నాభూమి అని ధౌర్జన్యానికి పాల్పడుతున్నాడు.

## బదిలీల
# హడావుడి షురూ



ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బదిలీల హడావుడి ప్రారంభమైంది. కొంతకాలంగా బదిలీల కోసం ఎదురుచూస్తున్న వారికి మోక్షం కలుగుతుంది. ఈ మేరకు బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలను కూడా ప్రభుత్వము జారీ చేసింది.



- రెండేళ్లు నిండితేనే దరఖాస్తులు చేసుకోవాలి
- ఆన్‌లైన్ కౌన్సెలింగ్
- నేడు ఖాళీల ప్రకటన
- నాలుగేళ్ల సర్వీసు పూర్తయితే బదిలీ
- అర్హుల జాబితాలను సిద్ధం చేస్తున్న అధికారులు

16లో...

# ఆహ్లాదకరం ... ఈ ఆరోగ్య కేంద్రం





-పచ్చని చెట్లతో అబ్బురపరిచే ఆహ్లాదకరం

-వైద్యం కోసం వచ్చిన రోగులకు ఎంతో చల్లదనం

-తాడ్వాయి ఆరోగ్య కేంద్రానికి జిల్లాలోనే కీర్తి ప్రతిష్టలు

మేడారం, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన తాడ్వాయిలోని ఆరోగ్య కేంద్రం అబ్బుర పరిచే విధంగా ఉంది. భవనం చుట్టూ పచ్చగా పెరిగే పూలమొక్కలు ఎమిడి ఉన్నాయి. నిజంగా ఇది ఆరోగ్య కేంద్రమేనా ..? లేక ధనవంతులకు ఏర్పాటు చేసినా గెస్ట్ హౌస్‌లా ఉంది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు ముక్కున వేలేసు కుంటున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం నిర్మించిన విడిది గృహంలా గానే కనిపిస్తుంది. వేసవి కాలంలో సైతం పచ్చని చెట్లు ఆహ్లాద కరంగా ఉంటున్నాయి. కార్మికుల కృషి ఎంతో ఎంది. ఆరోగ్య కేంద్రంలోని పనిచేసే కార్మికులే ఈ పూల మొక్కలను పెంచుతున్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పచ్చగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లు ఉన్నాయి. మారుమూల గ్రామాల నుంచి వైద్యం కోసం గర్భిణీ మహిళలు, జ్వరాలు వచ్చిన రోగులు, చిన్న పిల్లలు, వైద్యం ఈ దవాఖానాకు వస్తుంటారు. వైద్యం పొందిన తరువాత చల్లటి గాలి కోసం చెట్ల కింద ఉండడంతో వ్యాపించిన వ్యాధులు వైద్యంతోనే కాకుండా చెట్ల గాలిని పీల్చడంతో తొందరగా నయం అవుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పిల్లలు, మహిళలు పెద్దలు ప్రతి రోజు తాడ్వాయి ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. ఆహ్లాదకరమైన అబ్బురపరిచే పచ్చని చెట్ల కింద హాయిగాఉంటున్నారు. ఇలాంటి వాతావరణంలోనే రోగులకు రోగాలు తగ్గిపోతున్నాయి. ములుగు జిల్లాలోనే ఇలాంటి ఆరోగ్య కేంద్రం లేదంటున్నారు. జిల్లాలో పనిచేసిన కలెక్టర్, పోలీసు శాఖ అధికారులు,ట్రైనీ కలెక్టర్‌లు ఏజెన్సీ పర్యటకు వస్తుంటారు. ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణం అంతా ఆహ్లాదకరంగా ఉండడంతో అభినందించారు. ఇంకా అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజుపేటలో మెగా హెల్త్ క్యాంప్

*మంగపేట జూలై7, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క పుట్టిన రోజు మంగళవారం ఉండటంతో దానిని పురస్కరించుకుని ముందుగానే ఆదివారం రాజుపేట గ్రామంలో, చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్యం, సంక్షేమం కోసం హన్మకొండలోని ప్రముఖ భగీరధ కార్డియాక్ కేర్ సెంటర్ వైద్యురాలు కే.వైశాలి హాజరయ్యారు. సుమారు 250మందికి ప్రజలకు టూడికో, కొలెస్ట్రాల్, ఇసీజీ టెస్టులను నిర్వహించారు.

ములుగు జిల్లాకు చివరి మండలమైన మంగపేట మండలంలో ప్రజలకు ఉచిత చికిత్సను అందించాలనే లక్ష్యంతో తమ ఇష్టమైన నాయకురాలు పుట్టిన రోజును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజుపేట, చుట్టు ప్రక్కల గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్‌ఖాన్, కర్రి నాగేంద్రబాబు, తుమ్మల ముఖర్జి, చందర్లపాటి శ్రీనివాస్, గంగెర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, మురుకుంట్ల నరేందర్, చెట్టుపల్లి స్నేహకుమార్, ఫయాజ్, పల్లికొండ శ్రీవర్మ, కర్రి, వెంకటేష్, దగని వెంకటేష్, జ ంగం ఆదిత్య, మానస, చరిస్మా, పోగులమూడి రాజు, చందు, రిజ్వాన్, గంగెర్ల సిద్దూ, కాశీద్ తదితరులు పాల్గొన్నారు.



## దోషులను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



తమిళనాడు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని యల్లారెడ్డిగూడెం గ్రామ బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దళితులపై దాడులు జరిగినప్పుడు కాంగ్రెస్ బిజెపి పార్టీలు స్పందించకుండా మౌనం వహించడం సిగ్గుచేటని వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని గ్రామ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మేడి వాసుదేవ్, సిరిపంగి దిలీప్ కుమార్, పాలె మహేష్, రాజు, మేడి అశోక్, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాత అవార్డు అందుకున్న దైద నాగరాజు

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



16 సార్లు ప్రాణాలు కాపాడడానికి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన మండలానికి చెందిన దైద నాగరాజుకు అయాన్ ్ర భార్గవ్ ట్రస్ట్ వారు రక్తదాత అవార్డుతో సన్మానించారు.ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా సమాజానికి ఆదర్శంగా నిలిచిన నాగరాజుకు అవార్డుతో సన్మానించి అభినందించారు.

## మోట వెంకటయ్యకు సన్మానం



కేతేపల్లి, జులై 07, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలోని కుర్లపాడ్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పని చేస్తూ బదిలీ అయిన మోట వెంకటయ్యను గ్రామస్తులు పాఠశాల సిబ్బంది శాలువాలు, బొకేలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్‌హెచ్‌యం. లాజరస్, నల్లగొండ సిసి దశరథ, మాధవరెడ్డి, సైదిరెడ్డి, పాఠశాల, హెచ్ఎం స్వరూప విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మృతికి కారణమైన సిఐ జితేందర్ రెడ్డి

బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు, జులై 7, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా పనిచేస్తున్న శ్రీనివాస్ మృతికి కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని మరియు ఇతర పోలీస్ సిబ్బందిని తక్షణమే సర్వీసు నుంచి రిమూవ్ చేసి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యూత్ ములుగు జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్ అన్నారు. సిఐ జితేందర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది మానసిక ఒత్తిడి కారణంగానే ఎస్సై ఆత్మహత్య చేసు కున్నాడని, దీనిపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మృతికి కారణమైన వారు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను నియమించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రాజుపేటలో ప్రారంభమైన సంత

### పూజలు చేసి ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మంగపేట జూలై7, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో వారాంతపు సంతను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ప్రారంభించారు. రాజుపేట గ్రామంలో వారాంతపు సంత కావాలని గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.రాజుపేట గ్రామానికి చుట్టు ప్రక్కన గ్రామాలు ఎక్కువగా ఉండటం, రాజుపేటకు ఎక్కువగా చుట్టు ప్రక్కన గ్రామాల ప్రజలు వస్తుంటారు ఇంత పెద్ద సెంటర్‌లో సంత లేక పోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుతున్నాయని, సంత వల్ల గ్రామంలోని కూరగాయలు అమ్ముకునే సన్న, చిన్నకారు రైతులు, కూరగాయలు అమ్ముకే వారికి ఉపాధి దొరుకు తుందని గ్రామస్తులు అనేక సార్లు గ్రామ పంచాయతీ అధికారులకు తెలిపారు. ఎట్టకేలకు ఆదివారం సంతను ప్రారంభించారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామస్తులు పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి సంతను ప్రారం భించారు. ఈకార్యక్రమంలో వల్లెపల్లి శివప్రసాద్, తుమ్మల ముఖర్జీ, చందర్ల పాటి శ్రీనివాస్, కర్రి నాగేంద్రబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాసేవలో చేపట్టిన సేవలు సంతృప్తినిచ్చాయి

మాజీ ఎంపిటిసి సభ్యుడు వద్దేపల్లి లక్ష్మయ్య నేత

**చిట్యాల రూరల్, జులై 07, ప్రభాతవార్త:** ఐదేళ్లపాటు ప్రజాసేవలో చేపట్టిన సంతృప్తి నిచ్చాయని మాజీ ఎంపిటిసి సభ్యుడు వద్దేపల్లి లక్ష్మయ్య నేత అన్నారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల, వెంబావి గ్రామాల ఎంపిటిసి సభ్యుడిగా ఎన్నికైన వద్దేపల్లి లక్ష్మయ్య తన ఐదేళ్ల పదవీకాలం ఇటీవల ముగిసిన సందర్భంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం, రవీందర్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపిటిసి సభ్యుడిగా తనకు వచ్చిన అవకాశాలతో తాళ్లవెల్లంల, వెంబావి గ్రామాలాభివృద్ధికి గత ఐదేళ్ళుగా వద్దేపల్లి లక్ష్మయ్య నేత ఎనలేని కృషి చేశాడని పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు. పదవి విరమణ చేసిన కూడా ప్రజాప్రతినిధులు తమ ప్రజా సేవను కొనసాగించాలని సూచించారు. తనపై నమ్మకాన్ని పెట్టుకొని గెలిపించిన గ్రామస్తులకు లక్ష్మయ్య నేత కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలం ముగిసిన ప్రజలతో తన అనుబంధం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, నాయకులు పజ్జూరి అజయ్ కుమార్‌రెడ్డి, అద్దెల లింగారెడ్డి, చికిలంమెట్ల సైదులు, జనగాం అంజయ్య, పామనగుళ్ళ అంజయ్య, బుచ్చిరాములు, జోగు లింగస్వామి, నక్క శ్రీశైలం, జోగుసురేష్, ఏరుకొండ నరసింహ, ఆవుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ సిఎం ప్రదక్షిణలు



**చిట్యాల రూరల్, జులై 07, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోకుండా గత ఏడు నెలలుగా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన ప్రజా సమస్యలపై అవగాహనకు రాలేదని, ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. వ్యవసాయ పనులు ప్రారంభమైన నేటి వరకు రైతులకు పెట్టుబడి సాయం అందలేదని ఆవేదన వ్యక్తతం చేశారు. రూ. 2లక్షల రుణమాఫీ, వరికి క్వింటాల్‌కు రూ. 500బోనస్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. 24 గంటల విద్యుత్ వ్యవసాయానికి అందక, సకాలంలో వర్షాలు రాకపోవడం వల్ల పంటలు ఎండుతున్నా రైతులను పట్టించుకొనే నాథుడేలేడని విమర్శించారు. నిరుద్యోగ భృతి రూ. 3వేలు ఇస్తామని మాట తప్పారని, పెన్షన్లు కూడా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవుల అయిలయ్య, కొలను వెంకటేష్‌గౌడ్, బత్తుల నర్సింహగౌడ్, కొయగూర నర్సింహగౌడ్, నాతి శ్రీనివాస్, పైళ్ళ రఘుమారెడ్డి, బుస్సు వరప్రసాద్, బొడిగె సాయికుమార్, నమ్ముల అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత


**నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త:** మన కోసం మనం పరస్పర సహకారం అన్న నినాదంతో పట్టణ కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న స్వాన్ సంస్థ ఆ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తీర్చడానికి ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలను అందిస్తున్నారు.స్వాన్ సంస్థ సభ్యుడు కొత్తకొండ చంద్రశేఖర్ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు ఉన్నారు. వారికి సంస్థ నుండి రూ.65,000/- రూపాయలు



ఆయన భార్య పల్లవికి సంస్థ వ్యవస్థాపకులు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, లింగయ్య, నరసింహ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నర్సింగ్, సైదులు, మహేశ్, ఉదయ్, శేఖర్, మదన్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. జులై 7:**



అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ చెదురుబెల్లి రాములుగౌడ్ కుమార్తె అక్షయ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీకోటిరెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, అవుల పురుషోత్తంయాదవ్, వెంకటరమణారెడ్డి, గోనే నరేందర్‌రావు, రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సురభి రాంబాబు, అంజాద్‌ఖాన్, షేక్ జలీల్, షరీఫ్‌సార్, కొట్టాల శ్రీను, గోన చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**డిండి, జులై 7,ప్రభాతవార్త:** డిండిలోని జడ్పీ ఉన్నతపాఠశాలలోని 2000-2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందులో చదివి నాగర్ కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నా ఓ.అంజి అనే వ్యక్తి ఉత్తమ లెక్చరర్‌గా అవార్డ్ పొందినందుకు తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నరేష్. శ్రీశైలం, జ్ఞానేందం, అన్వర్, కేశవులు, క్రిష్ణ., రాకేష్, ప్రేమయ్య, చెన్నకేశవులు, నాగరాజు,రామస్వామి, రేణయ్య, సైదులు, సైదులు, బిక్షపతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**భువనగిరి ప్రభాతవార్త:**



విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాలిలా.. మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వద్ది శంకరయ్య(45) వ్యవసాయ పనుల నిమిత్తం రోజు మాదిరిగానే పొలానికి వెళ్ళిన వ్యక్తి మధ్యాహ్నం వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు గుర్తించి. పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారని, ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

# రోడ్డు డ్రైనేజీపై కూర్చున్న వ్యక్తులను ఢీకొట్టిన ద్విచక్రవాహనం

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చౌల్ల రామారం స్టేజి వద్ద ఆదివారం ఉదయం రోడ్డు డ్రైనేజీ పై కూర్చున్న ఇద్దరు వ్యక్తులను ద్విచక్ర వాహనం ఢీ కొనగా గాయాలయ్యాయి. చౌల్లరామారం గ్రామానికి చెందిన నాగెల్లి స్వామిదాసు విశ్రాంతి కొరకు, దేవర్పులకు చెందిన జోగు యాదలక్ష్మి బస్సు కోసం వేచి చూస్తూ జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన డ్రైనేజీపై కూర్చున్నారు. అదే కొండగడపకు గ్రామ వాసి బోడ యాదగిరి తన ద్విచక్ర వాహనంపై తిరుమలగిరి వైపుకు ప్రయాణిస్తు డ్రైనేజీపై కూర్చున్న ఇద్దరు వ్యక్తులను ఢీ కొట్టారు. ఈ ప్రమాద ఘటనలో నాగెల్లి స్వామిదాసు కాలు విరగగా, యాదలక్ష్మి మోకాలికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారుడు బైక్ ఆపకుండా వెళుతుండగా వెంబడించిన స్థానికులు చిర్రగూడూర్ శివారులో అదుపులోకి తీసుకొని పోలీసులకు సమాచారం అందించారు.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108లో నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు.

# ఈనెల 21న నకిరేకల్‌లో బోనాల పండుగ

**నకిరేకల్, జులై 7,ప్రభాతవార్త**



నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలో ఈనెల 21వ తేదీన ఆదివారం ఆషాడ బోనాల పండుగను నిర్వహించనున్నట్లు శ్రీ స్వయంభూ కాళికామత దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర రవిశంకర్ వెల్లడించారు. ఈమేరకు ఆదివారం సమావేశాన్ని నిర్వహించిన సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, ఢీకొండ ప్రకాష్, ఉయ్యాల శ్రీను, మిర్యాల కనకయ్య, ఊర శ్రీనివాసులు, మార్త నాగయ్య, మెర రేణుకుమార్, పల్లెల యాదగిరి, వంటిపాక అంబేద్కర్, మాసరం సోమయ్య, దాసరి రామచంద్రయ్య, ఢీకొండ ధనమ్మ, ఉయ్యాల సైదులు, బుచ్చాల వెంకన్న, బోడ సంతోష్‌కుమార్, బెక్కంటి నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

మునగాల (ప్రభాతవార్త): మునగాల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ సుదీర్ఘమైన మాదిగల స్వప్నం, కల అతిత్వరలో విజయం సాధించి విజయోత్సవ మహాసభ జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర నాయకులు పిడమర్తి సైదులు, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నడిగూడెం,జూలై07, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ములుగూరి సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మోషె, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ .. 30 యేండ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏబీసీడీ వర్గీకరణ సాధించుకున్నామని అన్నారు. ప్రజా సమస్యలపై కూడా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల ప్రకాష్, మాజీ జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న రాజు, సతీష్, గురువయ్య, దున్న శ్రీను, వెంకటేశ్వర్లు, అంజయ్య,పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ,7జులై,(ప్రభాతవార్త): ఎమ్మార్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని తుమ్మడపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మార్పిఎస్ మండల ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఉద్యమం మంద కృష్ణ మాదిగ పోరాటంతో మాదిగలకు ఆత్మగౌరవం,హక్కులు దక్కాయన్నారు. వికలాంగులు, వృద్ధులు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచి అక్కును చేర్చుకున్న ఏకైక ఉద్యమం ఎమ్మార్పిఎస్ అన్నారు. ఆయన చేసిన ఉద్యమ ఫలితంగా సాధించిన విజయాలు,సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు యాచారం శివకుమార్ మాదిగ, జిల్లా రమేష్,యంజాల యాదగిరి, దామెర సంజీవ.జె.మహేష్, ఎలుక జంగయ్య, జిల్లా మహేష్,నాగిళ్ల శివ,లపంగి శివ,జిల్లా చంటి,తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు,7జులై,(ప్రభాతవార్త):



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మునుగోడు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 1993 బ్యాచ్ సుమారు 41 సంవత్సరాల తరువాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని ఒకరినొకరు కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు.నాటి మధుర స్మృతులను,చిన్ననాటి అల్లర్లు గుర్తు చేసుకుని ఆనందాలను పంచుకున్నారు.నాడు విద్యాబుద్ధులు నేర్పిన, స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు , తోటి మిత్రులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.తాము ప్రస్తుత ఉద్యోగ,వ్యాపారం నేపథ్యం గురించి ఒకరికొకరు తెలుసుకున్నారు.అనంతరం స్నేహితులంతా జ్ఞాపికలను అందుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పి.యాదగిరి, జి.శేఖర్, టివిఎన్ స్వామి, ఎండి యూసుఫొద్దిన్, వై.నర్సి రెడ్డి, కె.గోవర్ధన్, సిహెచ్ మల్లయ్య, పి.రఘు, ఎం.తోమాస్,ఎం.జోజిరావు,సురేష్ కుమార్, ఎం.చార్లెస్, కె.లక్ష్మినారాయణ, విజయనిర్మల, టి.జోజి.జె.మారయ్య, టి.యాదప్ప, ఎండి రజాక్; డి.జెల్లయ్య,కె.దేవేందర్, జి.ముత్యాలు ,పి.నాయగయ్య, సిహెచ్ గోపాల్, సిహెచ్ అనంతాచారి, పి.దేవయ్య, ఎం.రాణి, బి.అంజయ్య, డి.వంఎకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

### - ఎంపి రఘురామరెడ్డి వెల్లడి

నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త): ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామరెడ్డి వెల్లడించారు. ఆదివారం అనాసాగరం గ్రామం నందు ఆగ్రామ కాంగ్రేస్ నాయకుడు కర్రి నర్సయ్య స్వగృహం నందు జరిగిన ఉప్పలమ్మతల్లి ఫంక్షన్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. అనాసాగరం గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎంపి రామసహాయం రఘురామరెడ్డి కాంగ్రేస్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం అధ్యక్షుడు ఎస్.కే.ఇమామ్‌ఖాదర్ ఎంపి రామసహాయం రఘురామరెడ్డికి వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెర్వు అరుణ, జిల్లా కాంగ్రేస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, నేలకొండపల్లి మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, వజ్జ శ్రీనివాసరావు, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, చిలకల సీతారావమ్మ, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొడాలి గోవిందరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ముక్కాల రామకృష్ణ, కట్టెకోల నాగార్జున, తాటికొండ కృష్ణయ్య, ఎస్.కే.మధార్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం,జూలై07, (ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవస్థాన కళ్యాణ మండప నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. రఘు కృష్ణమూర్తి, రమాదేవి రూ.35,116లు విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, దయాకర్ తెలిపారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## దేశీ డీలర్‌ల క్షేత్ర సందర్శన

నడిగూడెం,జూలై07, (ప్రభాతవార్త :




మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదర్శ రైతు శేషుకుమార్ వ్యవసాయ క్షేత్రం దేశీ డీలర్‌లు ఆదివారం సందర్శించారు. కృషి విజ్ఞాన కేంద్రం పెద్దపల్లి ఆధ్వర్యంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అమ్మే డీలర్‌లకు శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా 48 వారాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేపట్టడాన్ని సందర్శించిన వారు అవగాహన పెంపొందించుకున్నారు. సమీకృత వ్యవసాయం గురించి శేషుకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సీ.హెచ్.నరేష్, దేశీ వెసిలిటేటర్ శంకర్‌రావు, డీలర్‌లు పాల్గొన్నారు.

## జగన్నాథస్వామికి ప్రత్యేక పూజలు



**చిట్యాల రూరల్, జులై 07, ప్రభాతవార్త:** చిట్యాల మండలం తాళ్ళవెల్లెంల గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో పామనగుళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హోమం నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు పురోహితులు స్వామివారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. హరే రామ హరే కృష్ణ.. గోవిందా అంటూ పారాయణాలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు మధుసూదన్‌కు రెండు డాక్టరేట్ పురస్కారాలు

**నేలకొండపల్లి, జులై 7 ప్రభాతవార్త:** భారతదేశం ఆర్మీ రంగంలో విశిష్ట సేవలు అందించిన చెన్నారం గ్రామంకు చెందిన మాజీ సైనికుడు గుండా మధుసూదన్‌కు రెండు డాక్టరేట్ పురస్కారాలు లభించాయి. ఆఫీసర్ కేడర్‌గా ప్రమోషన్ పొందాడు. అలాగే. 100 అడుగుల ఇండియా ఫ్లాజా నిర్మించడంలో భాగస్వామ్యుడైనాడు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి గుండా మధుసూదన్ మాట్లాడుతూ భారతదేశం లో పుట్టిన ప్రతి ఒక్కరు భారతమాత సేవలో పాల్గొని తల్లి భరతమాత రుణం తీర్చుకోవాలని ఆయన చెప్పారు. భారతదేశం కోసం మాజీ ఆర్మీ ఉద్యోగి గుండా మధుసూదన్ చేసిన సేవల పట్ల చెన్నారం గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

..కొంతకాలంగా దారికాసి దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు
...బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు
..వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులు
...వివరాలు వెల్లడించిన నాంపల్లి సిఐ నవీన్ కుమార్

*చింతపల్లి,7జూలై,(ప్రభాతవార్త):*

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో గత కొన్నాళ్లుగా దారికాచి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను చింతపల్లి పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. నాంపల్లి సిఐ ఎ.నవీన్ కుమార్ ఆదివారం మీడియాకు వివరాలను వెల్లడించారు.గత నెల 26న చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన గోరేటి బక్కమ్మ(60) ఊరి శివారులోని కంచెర కాలనీ వద్ద గల తన పత్తిచేలోకి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా,బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇది ఏ ఊరు అంటూ అడుగుతూనే ఆమె మెడలోని సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడు లాక్కొని పారిపోయారు.ఈ ఘటనపై బాధితురాలు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దేవరకొండ డిఎస్పీ గిరిబాబు పర్యవేక్షణలో చింతపల్లి ఎస్ఐ,సిబ్బంది రంగంలోకి దిగి బృందాలుగా ఏర్పడి సిసి కెమెరాల ఫుటేజి పరిశీలిస్తూ దర్యాప్తు ముమ్మరం చేశారు.అందులో భాగంగా ఆదివారం చింతపల్లి సాయిబాబా గుడి ఎదురుగా హైవేపై వాహనాలు తనిఖీ చేస్తుండగా, బైక్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించాగా. ఈ పరిసర ప్రాంతంలో వరుస



దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాగా తేలింది.వారిని నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం బాలేంపల్లి గ్రామానికి చెందిన కుర్రతుల్యా నాయక్,సూర్యాపేట జిల్లా కోదాడ మండలం బాలాజీ నగర్‌కు చెందిన ధరావత్ బాలకృష్ణ అలియాస్ సిద్దుగా గుర్తించారు.వీరి వద్దనుండి 39గ్రాముల బంగారు గొలుసు,మోటార్ సైకిల్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ ముఠాలో సభ్యుడైన మరొక నిందితుడు అడవిదేవులపల్లి మండలం బాలేంపల్లి గ్రామానికి చెందిన రమావత్ వంశి నాయక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన సిఐ నాంపల్లి ,చింతపల్లి ఎస్ఐ, సిబ్బంది సైదులు,కిరణ్,శివకుమార్, రాంబాబులను నల్లగొండ జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ

*చిట్యాల రూరల్, జూలై 07, (ప్రభాతవార్త):*



మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆ సంఘం జిల్లా నాయకులు బుస్సు శంకర్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన హాజరై జెండాను ఎగురవేసి మాట్లాడారు. గత 30ఏళ్లుగా మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ల కోసం సదీర్ఘ పోరాటం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. గత ప్రభుత్వాలు మాదిగలను మోసం చేస్తూ వస్తున్నాయని రానున్న పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుస్సు మధుసూదన్, అంబాల ప్రవీణ్, బుస్సు వరప్రసాద్, బుస్సు నర్సింహ, చెరుకుపల్లి సాయిలు, రెడపాక శంకర్, బుస్సు శ్రీకాంత్ జిల్లా లింగస్వామి, బుస్సు ఊషయ్య, సీమ స్వామి, లింగస్వామి, జిల్లా సురేష్, బుస్సు శివ తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

*చిట్యాల రూరల్, జూలై 07, (ప్రభాతవార్త):*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు మారగోని శివశంకర్ గౌడ్‌ల సోదరుడు మారగోని మారయ్య ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్‌లు వేర్వేరుగా ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి మారయ్య మృతదేహానికి పూలమాలవేసి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కొలను వెంకటేష్ గౌడ్, సుంకరి యాదగిరి గౌడ్, ఆవుల అయిలయ్య, బత్తుల నర్సింహగౌడ్, కొయగూర నర్సింహ, నాతి శ్రీనివాస్, బుస్సు వరప్రసాద్, నమ్ముల అనిల్, పైళ్ళ రఘుమారెడ్డి తదితరులు ఉన్నారు.



# మానవ హక్కుల దండోరే మాదిగ దండోరా

*రఘునాథపల్లి, జూలై 7 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలకేంద్రంలో మహజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్‌చార్జ్ దర్శనాల రవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు.



ఈకార్యక్రమానికి మహజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం అనే నినాదాలు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఏర్పడి నేటికి 30ఏళ్లు అవుతుందని, ఈ కాలంలో ఎమ్మార్పీఎస్ మాదిగల హక్కులను పరిరక్షించడమే కాకుండా సమాజంలో బతుకుతున్న సబ్బండ వర్గాల పేదప్రజల కోసం కూడా పోరాటం చేసింది కాబట్టే అది మాదిగ హక్కుల దండోరా కాదు మానవ హక్కుల దండోరా అని అన్నారు. 30ఏళ్లుగా ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించేంది మాత్రం మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ మాత్రమే మా నాయకుడు కృష్ణ మాదిగ అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్‌కిరణ్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు నక్క సురేష్; దళిత నాయకులు కొమ్ముగాజు, బీర్ల మధు, గద్దం నగేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కదారి శ్రీకాంత్, కదారి విక్రమ్, బొట్లనాగరాజు, దర్శనాల సౌశ్వవ్, కడారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సమానత్వం సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం

**ప్రొఫెసర్ పోదేటి శ్రీనివాస్**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 7 (ప్రభాతవార్త :*



సమానత్వం సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం అని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ పోదేటి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేయూ మొదటి గేటు వద్ద ఎంఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఆవిర్భావం, మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరోసభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకుల కుట్రలను చేదిస్తు ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ స్వార్థపరులు కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30ఏళ్లుగా సజీవంగా నిలబడిందంటే మందకృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణం అన్నారు. ఇన్ని ఏండ్లపోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతోపాటు మొదటిదశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందన్నారు. మాదిగలకోసమే పోరాటం ప్రారంభించినా అన్నివర్గాల సంక్షేమంకోసం పోరాటం చేస్తుందన్నారు. సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామని అన్నారు. 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్న మాదిగ ప్రజలకు ఉద్యమానికి అండదండలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మ తిరుపతి, ఎంఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి డా.వడ్డేపల్లి మధుకర్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా మంద నరేష్, యువసేన నాయకులు పుట్ట భిక్షపతి, స్వేరో స్టూడెంట్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరహ జన్మదినం సందర్భంగా చిన్నారులకు స్వెటర్ల పంపిణీ

*జనగామ టౌన్, జూలై 7 (ప్రభాతవార్త :*



అరహ జన్మదినం సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు స్వెటర్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా జనగామ అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, సలహాదారుడు వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ ఆరహ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు గొరె బాలకృష్ణ-అఖిల జనగామ పట్టణంలోని గ్రేన్‌మార్కెట్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న గుడిసెవాసులలోని నిరుపేద కుటుంబంలోని చిన్నారులకు దోమల బెదకు వర్షాకాలంలో చలి తీవ్రత దృష్ట్యా 20మంది పిల్లలకు స్వెటర్లను పంపిణీ చేసిన ఆరహ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతీ ఒక్కరూ ఏదైనా సందర్భంగా అమ్మఫౌండేషన్ ఆలోచన, ఆశయాలలో పాలుపంచుకొని భాగస్వాములు కావాలని, నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలబడాలని ప్రజలకు,యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, సల్ల మహేష్, మద్దెల కార్తిక్, బింగి నరసింహులు, చిక్కుడు నాగేష్, ఒంకార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి

...సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు

<u>మునుగోడు,7జులై,ప్రభాతవార్త:</u>

రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మునుగోడు మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో మును గోడు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు.రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని,నిరుదోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నేర చట్టాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల




వీరారెడ్డి బోధించారు.క్లాస్ ప్రిన్సిపాల్‌గా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పాలడుగు నాగార్జునలు మాట్లాడారు.ఈ కార్య క్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితోగని విజయ్ కుమార్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య,నాంపల్లి చంద్రమౌళి, మండల కార్యదర్శులు మిర్యాల భరత్,ఏర్పుల యాదయ్య,వరికుప్పల ముత్యాలు, బొట్టు శివకుమార్, జెర్రిపోతుల ధనుంజయగౌడ్,నారగోని నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు కట్ట లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.




## మార్కొండేయ దేవాలయానికి విరాళం

...టిఆర్ ఫౌండేషన్



**చండూరు,7జులై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల శ్రీ మార్కొండేయ దేవాలయంలోని విగ్రహాల ముఖద్వారాలకు రక్షణగా ఉండే ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు కొరకు ఆదివారం టిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఒక లక్ష 20 వేల రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటి సభ్యులకు ఫౌండేషన్ చైర్మర్ బొబ్బల వెంకట్రామిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం,పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న,సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, దేవాలయ కమిటి అధ్యక్షుడు రావిరాల నగేష్,పద్మశాలి సంగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు,వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు కర్నాటి మార్కొండేయ, ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మోతీరామ్ నాయక్ మృతి బాధాకరం


...హరిలాల్ నాయక్



**చింతపల్లి,7జులై,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ మోతారామ్ నాయక్ మృతి బాధాకరం అని మాజి జెడ్పీటిసి హరినాయక్ అన్నారు.చింతపల్లి మండలం రోటిగడ్డ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేతావత్ మోతారామ్ నాయక్ ఆదివారం మృతిచెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.కటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, రోటిగడ్డ తండా సర్పంచ్ ఇస్లావత్ పద్మ పుల్ సింగ్‌నాయక్,పోతగోని రామస్వామి, కర్రె మల్లప్ప, ముద్దం రవి, జంగయ్య,వెంకటయ్య,భిక్షమయ్య,వసంత్ ,నేనావత్ రవీందర్, నేనావత్ ప్రసాద్,మేతరి శ్రీను, నేనావత్ దస్రు,ఇస్లావత్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రవీంద్రకుమార్

<u>చింతపల్లి,7జులై,ప్రభాతవార్త:</u>



చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన శివర్ల అని యాదవ్, స్వాతిల కుమారుడు సాన్విక్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి విరమణ తాత్కాలికమే

..భవిష్యత్తులో కూడా ప్రజా సేవలోనే

...మాజి ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి

<u>చండూరురూరల్,7జులై,ప్రభాతవార్త:</u>

గడిచిన 5 సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి తనకు సంతృప్తినిచ్చిందని రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని కస్తాల ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఎంపిటిసి పదవి విరమణ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తన సొంత గ్రామంలో పార్టీ నాయకులు,గ్రామస్తులు ఆమెను ఘనంగా సన్మానించారు.ఆనంతరం ఆమె మాట్లాడుతూ పదవి విరమణ తాత్కాలిక విరామం మాత్రమే అని భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో కొనసాగుతామన్నారు. తన హయాంలో శేషిలేటివాగు పనులు పూర్తి కాకపోవడంతో కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఫీడర్ ఛానల్ పనులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు పార్టీ నాయకులు ఆమెను గజమాలతో సత్కరించారు.తన పదవీకాలంలో సహకరించిన అధికారులకు గ్రామస్తులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట భిక్షం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజి ఎంపిటిసిలు పల్లె వెంకన్న, చేపురి యాదయ్య, మాజి సర్పంచ్ మెండు ద్రౌపదమ్మ, వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కలిమికొండ మల్లేష్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి, బొమ్మరబోయిన సైదులు,శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



## క్లాస్‌మేట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

<u>నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త</u>

అమ్మనబోలు గ్రామానికి చెందిన సిరిగిరి శ్రీనివాస్ ఇటీవలి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆయనతో కలిసి చదువుకున్న మిత్రులు వారి కుటుంబానికి రూ.30,000/- ఆర్థిక సహాయాన్ని అందించి తమ మిత్రుని పట్ల ఉన్న స్నేహాన్ని చాటుకున్నారు.



## పాశం సురేందర్‌రెడ్డికి ఘన సన్మానం

<u>మర్రిగూడ,7జులై,ప్రభాతవార్త:</u>

మర్రిగూడ మండల జెడ్పీటిసి పదవికాలం పూర్తయిన సందర్భంగా పాశం సురేందర్‌రెడ్డిని ఆదివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో పలువురు మర్రిగూడ మండల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆయన అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందారని,ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేశారని కొనియాడారు. వారు ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖుదాభక్షుపల్లి గ్రామ మాజి సర్పంచ్ సుధాకర్ నాయక్,ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరీష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు గౌడ్,గిరీష్, పందుల పాండుగౌడ్,వార్డు మెంబర్లు జావీద్ లక్ష్మణ్, శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ధరల నియంత్రణలో విఫలమైన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

ఇప్పటికే గత పది సంవత్సరాల నుంచి అన్ని రంగాల్లో మార్కెట్ లో అన్ని రకాల వస్తువుల మీద, గ్యాస్, పెట్రోల్, డీజిల్ తదితర మౌళిక వస్తువుల మీద విపరీతమైన ధరలు పెంచుతున్న కూడా ధరలను కట్టడి చేయడంలో ఈ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బోయినిపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.... జియో, ఎయిర్‌టెల్ సంస్థల మీద ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో ఈరోజు పేద, మధ్య తరగతి ప్రజల పట్ల ఈ బిజెపి ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. కేవలం అనిల్ అంబానీ, ముకేశ్ అంబానీ ల ఆస్తులను ఎలా పెంచాలని నరేంద్ర మోడీ తాపత్రాయపడుతున్నారనే తప్ప పేదల గురించి ఆలోచించడం లేదని వారు అన్నారు. వెంటనే ప్రజల పై భారం మోపకుండా పెరిగిన ధరలను తగ్గించాలని ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, అనుముల లింగారెడ్డి, గూడ లచ్చిరెడ్డి, పెంతల యాదిరెడ్డి, కడుతుల రవి, ఆవుల రాములు, కొనుకటి రవి, కొనుకటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**శ్రీవాసవి ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఆర్యవైశ్యుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఆదివారం



పట్టణంలోని వాసవి గార్డెన్స్ లో జిల్లా ఆర్యవైశ్య విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్ 2024 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్,ప్రాజెక్టు కమిటీ కన్వీనర్ మైలారపు రాంబాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పదవ తరగతి,ఇంటర్లలో 2024 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లా ఆర్యవైశ్య సుమారు 150 మంది విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా అందించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానం,ప్రశంసపత్రం ,జ్ఞాపిక,మెడల్స్ ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో మునుముందు అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులు రాణించే అవకాశాలున్నాయన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ వాసవి ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు.వేములవాడ,కొండగట్టు ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు.రాజకీయాలకతీతంగా ఆర్యవైశ్యుల ఉన్నతికి సేవలు అందిస్తానని తెలిపారు.కాగా కార్యక్రమానికి హాజరైన అతిథులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు,విద్యార్థులకు,నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి,వేములవాడ వైశ్య సత్రాల చైర్మన్లు,బుస్సా శ్రీనివాస్,తాటికొండ



పవన్,జిల్లా రైస్మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నూనె శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పిప్పరి అనిత,మోటూరి శ్రీనివాస్,మోటూరి అనిత,దువ్వ రాజులతోపాటు జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య విద్యార్థులు,సంఘ నాయకులు,పలువురు అధికారులు,అనాధికారులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయుల అక్రమ స్పౌస్ బదిలీలపై చర్యలు తీసుకోవాలి : తపస్ డిమాండ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వివిధ క్యాడర్లలో ప్రత్యేక కేటగిరి కింద పలువురు ఉపాధ్యాయులు తప్పుడు విధానాలతో జిల్లా కేంద్రానికి సమీపాన బదిలీ ఉత్తర్వులు పొందినారని నిబంధనలకు విరుద్ధంగా వీరి బదిలీలు జరిగాయని స్పౌస్,ప్రత్యేక కేటగిరి బదిలీలన్నింటిని పరిశీలించి సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి వినతిపత్రం సమర్పించింది.ఈ కార్యక్రమంలో తపస్‌జిల్లా అధ్యక్షప్రదాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినిపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులుగా బోగోజి ముకేష్ ఖన్నా నియామకం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల ఇందిరాభవన్‌లో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ జగిత్యాల నియోజకవర్గం సేవా దళ్ అధ్యక్షులుగా బోగోజి ముకేష్ ఖన్నాకు ఆదివారం నియామకపత్రం అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఈ సందర్భంగా బోగోజి ముకేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి,రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేంధర్‌కు జిల్లా అధ్యక్షులు మారుతి,బాపూజీకి దన్యవాదాలు.కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారు



## ఘనంగా బోనాల పండుగ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ మున్నూరుకాపు సంఘం అధ్వర్యంలో బోనాలు నిర్వహించారు.అషాడమాసం ప్రారంభం అయినందున శాంతినగర్ మున్నూరు కాపు సంఘం నాయకుడు శ్రీకాంత్ అధ్వర్యంలో ఇంటింట మహిళలు బోనాలు నిర్వహించారు . ఉదయం బోనం తయరు చేసి కొత్త దుస్తులు ధరించి నెత్తిన బోనం ఎత్తుకొని సంఘం అధ్వర్యంలో ర్యాలీగా డప్పు చప్పులతో ముత్యల పోచ్చమ్మ దేవాలయం చేరుకొని బోనాలు,మొక్కులు సమర్పించుకున్నారు. దూమల రంజిత్,

## అటో యూనియన్ అధ్వర్యంలో మైసమ్మ,పొచమ్మలకు మొక్కులు సమర్పన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



పట్టణంలోని వెంకంపేట 36వార్డు అటో యూనియన్ అధ్వర్యంలో మైసమ్మ,పోచమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అషాడమాసంలో అమ్మవారి మొక్కులు సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కల్లూరి రాజు, గౌరవ సలహాదారుడు



బొల్లి రాంమోహన్,నాయకులు అంబలా మల్లేశం,శేఖర్, మనోహర్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో రేగుల బాలరాజు అనే వ్యక్తి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు 2003 - 2004 సంవత్సరం కలిసి చదువుకున్న అతని స్నేహితుల అందరూ కలిసి ఆ కుటుంబానికి 52,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



# ఆహ్లాదకరం ... ఈ ఆరోగ్య కేంద్రం





-పచ్చని చెట్లతో అబ్బురపరిచే ఆహ్లాదకరం

-వైద్యం కోసం వచ్చిన రోగులకు ఎంతో చల్లదనం

-తాడ్వాయి ఆరోగ్య కేంద్రానికి జిల్లాలోనే కీర్తి ప్రతిష్టలు

మేడారం, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన తాడ్వాయిలోని ఆరోగ్య కేంద్రం అబ్బుర పరిచే విధంగా ఉంది. భవనం చుట్టూ పచ్చగా పెరిగే పూలమొక్కలు ఎమిడి ఉన్నాయి. నిజంగా ఇది ఆరోగ్య కేంద్రమేనా ..? లేక ధనవంతులకు ఏర్పాటు చేసినా గెస్ట్ హౌస్‌లా ఉంది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు ముక్కున వేలేసు కుంటున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం నిర్మించిన విడిది గృహంలా గానే కనిపిస్తుంది. వేసవి కాలంలో సైతం పచ్చని చెట్లు ఆహ్లాద కరంగా ఉంటున్నాయి. కార్మికుల కృషి ఎంతో ఎంది. ఆరోగ్య కేంద్రంలోని పనిచేసే కార్మికులే ఈ పూల మొక్కలను పెంచుతున్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పచ్చగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లు ఉన్నాయి. మారుమూల గ్రామాల నుంచి వైద్యం కోసం గర్భిణీ మహిళలు, జ్వరాలు వచ్చిన రోగులు, చిన్న పిల్లలు, వైద్యం ఈ దవాఖానాకు వస్తుంటారు. వైద్యం పొందిన తరువాత చల్లటి గాలి కోసం చెట్ల కింద ఉండడంతో వ్యాపించిన వ్యాధులు వైద్యంతోనే కాకుండా చెట్ల గాలిని పీల్చడంతో తొందరగా నయం అవుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పిల్లలు, మహిళలు పెద్దలు ప్రతి రోజు తాడ్వాయి ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. ఆహ్లాదకరమైన అబ్బురపరిచే పచ్చని చెట్ల కింద హాయిగాఉంటున్నారు. ఇలాంటి వాతావరణంలోనే రోగులకు రోగాలు తగ్గిపోతున్నాయి. ములుగు జిల్లాలోనే ఇలాంటి ఆరోగ్య కేంద్రం లేదంటున్నారు. జిల్లాలో పనిచేసిన కలెక్టర్, పోలీసు శాఖ అధికారులు,ట్రైనీ కలెక్టర్‌లు ఏజెన్సీ పర్యటకు వస్తుంటారు. ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణం అంతా ఆహ్లాదకరంగా ఉండడంతో అభినందించారు. ఇంకా అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజుపేటలో మెగా హెల్త్ క్యాంప్

మంగపేట జూలై7, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర ్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క పుట్టిన రోజు మంగళవారం ఉండటంతో దానిని పురష్కరించుకుని ముందుగానే ఆదివారం రాజుపేట గ్రామంలో, చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్యం, సంక్షేమం కోసం హన్మకొండలోని ప్రముఖ భగీరధ కార్డియాక్ కేర్ సెంటర్ వైధ్యురాలు కే.వైశాలి హాజరయ్యారు. సుమారు 250మందికి ప్రజలకు టూడికో, కొలెస్ట్రాల్, ఇసీజీ టెస్టులను నిర్వహించారు.

ములుగు జిల్లాకు చివరి మండలమైన మంగపేట మండలంలో ప్రజలకు ఉచిత చికిత్సను అందించాలనే లక్ష్యంతో తమ ఇష్టమైన నాయకురాలు పుట్టిన రోజును దృష్టిలో ఉంచుకుని కాంగ్రేస్ పార్టీ నాయకులు ఉచిత వైధ్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. రాజుపేట, చుట్టు ప్రక్కల గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా వైధ్య పరీక్షలు చేయించాలనే ఉద్దేశంతో వైధ్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్‌ఖాన్, కర్రి నాగేంద్రబాబు, తుమ్మల ముఖర్జి, చందర్లపాటి శ్రీనివాస్, గంగెర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, మురుకుంట్ల నరేందర్, చెట్టుపల్లి స్నేహకుమార్, ఫయాజ్, పల్లికొండ శ్రీవర్మ, కర్రి, వెంకటేష్, దగని వెంకటేష్, జ ంగం ఆధిత్య, మానస, చరిస్మా, పోగులమూడి రాజు, చందు, రిజ్వాన్, గంగెర్ల సిద్దూ, కాలీద్ తదితరులు పాల్గోన్నారు.



## దోషులను కఠినంగా శిక్షించాలి

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త




తమిళనాడు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని యల్లారెడ్డిగూడెం గ్రామ బహుజన సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆర్మ్ స్ట్రాంగ్ హత్యను ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దళితులపై దాడులు జరగినప్పుడు కాంగ్రెస్ బిజెపి పార్టీలు స్పందించకుండా మౌనం వహించడం సిగ్గుచేటని వెంటనే దోషులను కఠినంగా శిక్షించాలని గ్రామ కమిటి సభ్యులు డిమాండ్ చేశారు.కార ్యరకమంలో మేడి వాసుదేవ్, సిరిపంగి దిలీప్ కుమార్, పాలె మహేశ్, రాజు, మేడి అశోక్, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాత అవార్డు అందుకున్న దైద నాగరాజు

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



16 సార్లు ప్రాణాలు కాపాడడానికి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన మండలానికి చెందిన దైద నాగరాజుకు అయాన్ ్ర భార్గవ్ ట్రస్ట్ వారు రక్తదాత అవార్డుతో సన్మానించారు.ట్రస్ట్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మహా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా సమాజానికి ఆదర్శంగా నిలిచిన నాగరాజుకు అవార్డుతో సన్మానించి అబినందించారు.

## మోట వెంకటయ్యకు సన్మానం



కేతేపల్లి, జులై 07, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలోని కుర్లపాడ్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పని చేస్తూ బదిలీ అయిన మోట వెంకటయ్యను గ్రామస్తులు పాఠశాల సిబ్బంది శాలువాలు, బొకెలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌యం. లాజరస్, నల్లగొండ సిసి దశరథ, మాధవరెడ్డి, సైదిరెడ్డి, పాఠశాల, హెచ్‌ఎం స్వరూప విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేటలో ప్రారంభమైన సంత

### పూజలు చేసి ప్రారంభించిన కాంగ్రేస్ నాయకులు

మంగపేట జూలై7, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో వారాంతపు సంతను ఆదివారం కాంగ్రేస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ప్రారంభించారు. రాజుపేట గ్రామంలో వారాంతపు సంత కావాలని గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు.రాజుపేట గ్రామానికి చుట్టు ప్రక్కన గ్రామాలు ఎక్కువగా ఉండటం, రాజుపేటకు ఎక్కువగా చుట్టు ప్రక్కన గ్రామాల ప్రజలు వస్తుంటారు ఇంత పెద్ద సెంటర్‌లో సంత లేక పోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుతున్నాయని, సంత వల్ల గ్రామంలోని కూరగాయలు అమ్ముకునే సన్న, చిన్నకారు రైతులు, కూరగాయలు అమ్ముకే వారికి ఉపాధి దొరుకు తుందని గ్రామస్తులు అనేక సార్లు గ్రామ పంచాయతీ అధికారులకు తెలిపారు. ఎట్టకేలకు ఆదివారం సంతను ప్రారంభించారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద గ్రామస్తులు పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి సంతను ప్రారం భించారు. ఈకార్యక్రమంలో వల్లెపల్లి శివప్రసాద్, తుమ్మల ముఖర్జీ, చందర్ల పాటి శ్రీనివాస్, కర్రి నాగేంద్రబాబు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.





## ఎస్సై మృతికి కారణమైన సిఐ జితేందర్ రెడ్డి

### బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు, జూలై 7, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా పనిచేస్తున్న శ్రీనివాస్ మృతికి కారణమైన సిఐ జితెందర్ రెడ్డిని మరియు ఇతర పోలీస్ సిబ్బందిని తక్షణమే సర్వీసు నుంచి రిమూవ్ చేసి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యూత్ ములుగు జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్ అన్నారు. సిఐ జితెందర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది మానసిక ఒత్తిడి కారణంగానే ఎస్సై ఆత్మహత్య చేసు కున్నాడని, దీనిపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మృతికి కారణమైన వారు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ కమీషన్‌ను నియమించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేకు అవిశ్వాసాలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు



మోత్కూర్ ప్రభాతవార్త: నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టి తొలగించటానికి పెట్టిన శ్రద్ధ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి చేయడంపై ఎమ్మెల్యే మందుల సామేల్ శ్రద్ధ చూపడం లేదని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. మోత్కూర్ మండలం దత్తప్ప గూడ గ్రామంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం అవిశ్వాసాలు పెట్టి ప్రతీకర చర్యలకు పాల్పడుతున్న తప్ప నియోజకవర్గంలో అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని తిరుమలగిరి, మోత్కూర్ మున్సిపల్ చైర్మన్, అడ్డగూడూర్, మోత్కూర్, నూతనకల్లు, శాలిగౌరారం, నాగారం సింగిల్ విండో చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టి కౌన్సిలర్లు డైరెక్టర్లను ఫిరాయింపుదారులను ప్రోత్సహించి అధికారంతో బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు చేసి ఈ ప్రాంతం నుండి ఇసుక తరలించకుండా కాపాడుతాన్ని రైతులను నమ్మించి ప్రస్తుం ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అక్రమ ఇసుక రవాణాకు రాజ్యం పోస్తున్నాడని ఆరోపించారు. తన కుమారుల ద్వారా ఇసుక లారీలను కొనుగోలు చేయించి వంగమర్తి నుండి ఇసుక రవాణాకు దారులు వేశారని, తన కుమారుల ద్వారా ప్రభుత్వ అధికారులను బెదిరింపుకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మోత్కూర్ సింగిల్ విండోలో తనపై తన కుమారునిపై చేసిన ఆరోపణలు ఏ ఒక్కటి నిజమైన నిరూపించిన తాను దేనికైనా సిద్ధమని 30 సంవత్సరాలుగా సింగిల్ విండోపై ఏ ఒక్క రూపాయి పాలకవర్గం తీర్మానం లేకుండా ఖర్చు చేసినట్లు నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని అన్నారు. కేవలం రాజకీయ వ్యక్తిగతంగా కక్షలతో తమని బదనాం చేయడానికి ప్రాధాన్యతిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు నమ్మించి సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చినంక ఏ ఒక్కటీ అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు పెంచుతామని, రైతు బంధును, రైతు భరోసాగా మార్చి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని, కనీసం వానాకాలం నిధులు కూడా మంజూరు చేయలేదని, మహిళలకు మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, పండించిన పంటకు రూ.500 బోనస్ ఇస్తామని అబద్ధపు మాటలు చెప్పి ఇచ్చిన ప్రతి మాటకు సన్న కారు చిన్న కారు రైతులమని ఇన్కమ్ టాక్స్ చెల్లించే వారికి ఇవ్వమని, ప్రతి పథకానికి ఏదో ఒక కారణం అడ్డు చూపి తప్పించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలనె నెరవేర్చని కాంగ్రెస్ ప్రతిపక్షాలు పార్టీలో ఉండి వాటిని ఎండగడతామని, హామీలపై ఉద్యమ బాట చేపడుతామని ఆయన హెచ్చరించారు. స్వపక్షంలోనే ప్రజల్లో కాంగ్రెస్ విమర్శలు ఎదుర్కోంటుందని, త్వరలోనే ప్రతిపక్షంగా కాంగ్రెస్ హామీలపై ప్రజల పక్షాన నిలబడి ఉద్యమనిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతు సమన్వయ కమిటీ మండల మాజీ అధ్యక్షుడు కొండా సోమల్లు, మోత్కూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, బిఆర్ఎస్ మండల నాయకులు అండం రాజిరెడ్డి, గజ్జి మల్లేశం, విష్ణు రాంపాక, నాగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మల్లమనిత క్రాంతి కుమార్ రెడ్డి, చేతరాశి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనానికి ప్రాధాన్యం ఇవ్వాలి : జూలకంటి రంగారెడ్డి



హాలియా, ప్రభాతవార్త. జూలై 7: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిల సమావేశం రెండు రాష్ట్రాలకు మంచి పరిణామం అని , రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా చర్యలు ఉండాలని మాజీ శాసన సభ్యులు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా బదిలీలు, ఏపీలో కలిగిన గ్రామాలపై చర్చ చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, ప్రధాన రహదారుల విస్తరణ, నదులపై బ్రిడ్జీలు, రెండు రాష్ట్రాల అస్తి పంపకాలలో రాష్ట్ర ప్రయోజనాలకు భంగం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రభుత్వంపై వత్తిడి చేసి విభజన హామీలను అమలు చేయించాలన్నారు. రాజకీయాల ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనానికి పద్ధతిలో కేంద్రం వ్యవహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్, ఖమ్మంపాటి శంకర్, గోవర్ధనమ్మ, శంకరయ్య, రవినాయక్, దోరేపల్లి మల్లయ్య , సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ప్రజాప్రతినిధులే కీలకం

### ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు, జూలై 07, ప్రభాతవార్త: ప్రజాసేవలో ప్రజాప్రతినిధులే కీలకమని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో పజాప్రతినిధుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజాప్రతినిధులకు పదవీకే విరమణ ప్రజాసేవకు విరమణ కాదని పేర్కొన్నారు. 5 సంవత్సరాల పదవి కాలం ముగిసినప్పటికీ ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే వారు శాశ్వతంగా నిలబడతారని, నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం పదవీవిరమణ పొందిన ఎంపీపీ బొల్లం జయమ్మ, జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, ఎంపీటీసీ లక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీటీసీలకు శాలువ, మేమోంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకులు రంగసాయిరెడ్డి, అంకతి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంకతి సత్యం, వెంకటరాహుల్‌రెడ్డి, ముంగి శివ మారయ్య, పోలె డేవిడ్, ఎంపీటీసీ భాస్కరి నాగేంద్ర, నారాయణ, మేరెడ్డి వెంకటరెడ్డి, విశ్వనాధుల రాణి రమేష్, మంజుల శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, కంచి పాపయ్య, మేరెడ్డి వెంకటరమణ, ఎంపీటీసీలు, ఎంపీడీవో వెంకటేశం, రాధాకృష్ణ, లింగయ్య, ఏఈలు గ్రీష్మరెడ్డి, వరలక్ష్మి, లింగయ్య, మధు తదితరులు ఉన్నారు.






## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్,జూలై 7, ప్రభాతవార్త

కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన బొడ్డుపల్లి ఆంజనేయులువరలక్ష్మి దంపతుల చిన్నారులు హర్ష,చైత్రల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోగుల నర్సింహా, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను,బిఆర్ఎస్ మండల నాయకులు నోముల వెంకటేశ్వర్లు, ముప్పిడి సింహాద్రిలతోపాటు బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి వెంకన్న, బొడ్డుపల్లి నగేష్, బొడ్డుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చిన్నారులను ఆశీర్వదించిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు బొడ్డుపల్లి జానకిసైదులు, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మిశ్రీనివాస్, కట్టంగూర్ మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య, సుంకరబోయిన గంగాధర్, బిజెపి నాయకులు కోమటి భాస్కర్‌లతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు చిన్నారులను ఆశీర్వదించారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



చిట్యాల, జులై 07, ప్రభాతవార్త: ఎమ్మార్పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. సంఘం జెండాను ఎగురవేశారు. మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా ఎమ్మార్పిఎస్ నాయకులు చిట్యాల మండల కేంద్రంలో రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకుడు ఎరసాని గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోముల పురుషోత్తం మాదిగ, బస్సు శంకర్ మాదిగ, గంగాపురం లింగస్వామి మాదిగ, కర్రె లింగస్వామి మాదిగ, పాల శ్రీను మాదిగ, పొలిమేర దశరథ మాదిగ, నండిపాటి సురేష్ మాదిగ, పెరిక నరసింహా మాదిగ, మేడి రాజు మాదిగ, ఆదినారాయణ, సంగప్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం మైనార్టీలకు పుస్తకాల వితరణ

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త



పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం హైదరాబాదులో నిత్యం అన్నదానం, రక్తదానం, పేద శవాలకు అంత్యక్రియలు , ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించే రాజమాత ఫౌండేషన్, సిఎస్ఆర్ ఫౌండేషన్ ల 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని ముస్లిం మైనార్టీ, ఇతర పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ఇతర పాఠ్య సామాగ్రిని ఆ సంస్థ చైర్మన్ ఏ.ఉదయ్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.సర్వర్ అలి, షబ్బీర్ హుస్సేన్, కైసర్, ఆసిఫ్ అలీ, అమీన్ పాషా, లక్ష్మణ్, రాజేష్, జాని, సిద్దిఖ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

నార్కట్‌పల్లి, జులై 7 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో గ్రామంలోని దాదాపు అన్ని కులాల వారికి కమ్యూనిటీ హాళ్లను నిర్మించుకోడానికి భూమిని కేటాయించడంతో పాటు నిర్మాణానికి కూడా సహకారం అందించాలని నార్కట్‌పల్లి మండల పద్మశాలి సంఘం సభ్యులు మాజీ సర్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వరేశంను కలిసి వినతి పత్రాన్ని అందించి కోరారు.అన్ని కులాల వారికి సమాన ప్రాధాన్యతను అందించడే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దీనిపై తప్పకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10వేల నోట్ పుస్తకాలు అందించిన "మధుబాబు"



సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన), తనయుడు ,

వ్యాపారవేత్త, మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి ఉదార స్వభావంతో గ్రామంలో తన సొంత నిధులతో ప్రజలకు అవసరమైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా తన తండ్రి దాసరి చిట్టి నాయన జన్మదినం



సందర్భంగా ఆదివారం గ్రామంలో కేక్ కట్ చేసి గ్రామస్తులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థినీ, విద్యార్థులకు తన తాత స్వర్గీయ దాసరి వీరా రెడ్డి జ్ఞాపకార్థం పేరుతో ముద్రించిన రూల్స్ మరియు వైట్ నోట్ పుస్తకాలను ఒకొక్క విద్యార్థికి ఏడు పుస్తకాల చొప్పున జన్మదిన సందర్భంగా అందజేయడం జరిగింది. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదనే నానుడితో మధు మోహన్‌రెడ్డి తన దాతృత్వంతో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు 10వేల నోట్ పుస్తకాలను తన తండ్రి జన్మదిన సందర్భంగా ఆదివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తన స్వగ్రామైన గండుగులపల్లి వెళ్లి మధు మోహన్‌రెడ్డి దాదాపు 3 వేల నోట్ పుస్తకాలు అందజేయడం జరిగింది. మధు మోహన్‌రెడ్డి గంగారం గ్రామంతో పాటు పరిసర గ్రామంలో మరియు అశ్వారావుపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో సైత పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మధు మోహన్‌రెడ్డిని ఈసందర్భంగా జారె ఆదినారాయణ అభినందిస్తూ ప్రశంసించారు. ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గంలోని తన స్వగ్రామైన గంగారం మరియు పరిసర గ్రామాలైన రామానగరం, చిన్నపాకలగూడెం, పెద్దపాకలగూడెం, రామగోవిందాపురం, ప్రకాష్ నగర్, పాత అర్జునవాడ కాలనీ తదితర గ్రామాల్లో ని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ చేతుల మీదుగా దాసరి వంశంతో ముంద్రించిన నోట్ పుస్తకాలను మధు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు రమేష్, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేంది టియుడబ్ల్యూజే

### చెర్రీస్ రెస్టారెంట్‌లో జరిగిన తొలి సమావేశంలో సంఘ నేతలు



సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త: అర్ధ శతాబ్దంపైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే ఏకైక యూనియన్ అని ఆ సంఘం అనుబంధ రాష్ట్ర నాయకుడు, సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు అన్నారు. పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్‌లో టియుడ బ్ల్యూజే (ఐజేయు) అనుబంధ సత్తుపల్లి ప్రె స్ క్లబ్ మొదటి సమావేశం నిమ్మగడ్డ శ్రీకాంత్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, ఆ పార్టీ మండల కార్యదర్శి తడికమళ్ల యోబులు నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, త్రిమూర్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో జర్నలిస్టుల పక్షాన తమ పార్టీ పోరాటాలకు ఎప్పుడూ సిద్ధమేనని , ఇ ళ్ల స్థలాల సాధనకు కూడా తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని, సమాజంలో గౌరవ,మర్యాదలతో జీవిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని, వారి హక్కుల సాధన కోసం తాము వారికి అండ, దండగా ఉంటామని దండు ఆదినారాయణ యోబులు అన్నారు. రానున్న కాలంలో జరిగే ప్రతి కార్యక్రమం జర్నలిస్టుల జర్నలిస్టుల సమస్యల సాధన కోసం ఉంటుందని, తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను ప్రతి ఒక్కరు కాలర్ ఎ గరేసుకునేలా పనులు చేస్తామని తాము మాటలు చెప్పమని, చేసి చూపిస్తామని రానున్న రోజుల్లో మేము చేసే కార్యక్రమాలే తామేంటో నిరూపిస్తాయని అధ్యక్ష, కార్యదర్శులు బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు అన్నారు. జర్నలిస్టులు న్యాయ బద్ధంగా వ్యవహరించాలని, కలం కార్మికులు పదునైన వార్తలన సందిస్తేనే గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.

పత్రికల్లో చిన్నా, పెద్ద అనే తేడాలు ఉండవని, సమస్యలను గుర్తించి వార్త ప్రచురిస్తే పరిష్కారం అదే వస్తుందని అన్నారు. కొందరు సీనియర్‌లు అవహేలనగా మాట్లాడుతున్నారని, వారి మాటలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. పత్రికా రంగంలో ఆటు పోట్లు ఉంటా యని, విమర్శించే వారిని పట్టించు కోకుండా తమ పని తాము చేసుకోవాలని, వార్తలు రాసేటప్పుడు సహనం, ఓపిక, నిజాన్ని నిర్భ యంగా రాయగలిగే ధైర్యం ఉండాలని, అలా ఉన్నప్పుడే జర్నలిస్టులకు గౌరవ మర్యాదలు పెరుగుతాయన్నారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తా మని , జర్నలిస్టుల ఎదుగుదలకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని బివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు హామీ ఇచ్చారు. పాత్రికేయుల సమస్యల సాధన కోసం గల్లీ నుండి ఢిల్లీ దాక కొట్లాడి పరిష్కరించే శక్తి సామర్థ్యాలు టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్‌కే ఉన్నాయని ఇండియన్ జర్నలిస్టు రాష్ట్ర నాయకుడు ఎ స్‌కె. ఖాదర్ బాబా అన్నారు. యూనియన్‌కు అనుబంధంగా ప్రెస్ క్లబ్‌లు లేవని కొందరు మాట్లాడుతున్నారని, అవగాహనలేని వారి మాటలను పట్టించుకోవ ద్దని, గత ప్రభుత్వానిక అనుబంధంగా ఉన్న టిజెఎఫ్ యూనియన్, ఐజేయు యూనియన్‌లకు మధ్య ప్రెస్ క్లబ్ హోరాహోరీగా జరిగిన వాటిల్లో ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లు కొన్ని చోట్ల ఘన విజయాలు సాధించాయని ఆయన గుర్తు చేశారు. అవగాహన లేని వారి మాటలు పట్టించుకొని మనసును పాడు చేసుకోర్దని, కొందరు ప్రెస్‌క్లబ్‌ను లేకుండా చేస్తామంటు న్నారని, అహంకార పూరిత మాటలు మాట్లాడే ముందు ఓసారి ఆలోచించుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలాలు సాధించే బాధ్యత తాను తీసుకుంటానని ఖాదర్‌బాబా మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జెమిని సతీష్, గురవయ్య, కోశాధికారి కందుల గురవయ్య, సహాయ కార్యదర్శి ఐ. శ్రీనివాసరావు, కోశాధికారి కందుల గురవయ్య, ఉపాధ్యక్షులు బత్ర శ్రీనివాసరావు, జర్నలిస్టులు నిమ్మగడ్డ శ్రీకాంత్, టి. న్యూస్ రామకృష్ణ , తడికమళ్ల అప్పారావు, రాంప్రసాద్, కోట అశోక్‌రాజా, రమణ, ప్రభాకర్, జంగం కిరణ్, కృష్ణ , రాంబాబు, గణేష్, పాపా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీక్ అయ్యి వృధాగాపోతున్న నీరు

సారపాక, ప్రభాతవార్త : మండలపరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో గల పది రోజులుగా పైప్‌లైన్ లీకేజీ అయ్యి నీళ్లు వృధాగా పోతున్నాయి. అయినా పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులకు ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాదిమంది ఐటీసీకు వెళ్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇటువైపు గుండానే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు దర్శనానికి వెళ్తున్న పైప్‌లైన్ లీకేజీని ఎవరు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## నేడు తల్లాడలో ఉచిత వైద్యశిబిరం



తల్లాడ, జూలై 7 ప్రభాతవార్త తల్లాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు రాయల రాము తెలిపారు. ఎమ్మెల్యే మట్టా రాగమాయి సూచనలతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో యశోద ఆసుపత్రి, మ్యాక్స్, ఐ కేర్, అంకుర వంటి ప్రముఖ ఆసుప్రతుల్లో పనిచేస్తున్న నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షలు చేస్తార ని, ఆ అవకాశాన్ని మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 8 గంటలకు శిబిరాన్ని ఎమ్మెల్యే రాగమాయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమతమ గ్రామాల్లోని ప్రజలను శిబిరానికి హాజరయ్యే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



పెనుబల్లి, జూలై 07, ప్రభాతవార్త మండల పరిధిలోని అడవిమల్లెల ప్రాథమికోన్నత పాఠశాల నందు గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు మధుని, ఉపాధ్యాయినీ సునీతను ఆదివారం గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ గుంట్రు రమేష్, గ్రామ పంచాయితీ మాజీ పాలకవర్గ సభ్యులు తేళ్ళ ఆనందరావు, జొన్నలగడ్డ రామకృష్ణ, గ్రామ పెద్దలు తాళ్ళూరి శేఖర్‌రావు, కొల్లి ప్రసాద్, కొల్లి రాజా, గుంట్రు ప్రసాద్, గ్రామపంచాయితీ కార్యదర్శి నరసింహారావు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## 13,14 తేదీల్లో మధిరలో విద్యా,వైజ్ఞానిక శిక్షణా తరగతులు

సత్తుపల్లి, జూలై 07, ప్రభాతవార్త: ఈనెల 13,14వ తేదీల్లో మధిర పట్టణంలో ప్రగతి శీల యువజన సంఘం పీవైఎల్ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించ తలపెటినట్లు ఈ శిక్షణా తరగతులకు యువత పెద్ద ఎత్తున తరలి రావాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లిలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంల ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అత్యధికంగా యువ సంపద కలిగిన దేశం భారత దేశం అని ఆయన అన్నారు. కానీ యువ శక్తిని పాలకులు సద్వినియోగం చేసుకోవడం లేదని, మద్యం, డ్రగ్స్, గంజాయి తదితర మత్తుల్లో ఉండేలా యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సమాజంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతుల్లో చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణా తరగతులకు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 150 మంది ప్రతినిధులతో ఈ విద్యా , వైజ్ఞానిక తరగతులు పై తేదీల్లో రెండు రోజుల పాటు మధిరలో నిర్వహించ తలపెట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ కల్లూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు దుంపా కామేష్, సంఘం అరుణ్ కుమార్, ఆ సంఘం నాయకులు యాదగిరి భరత్ సాయి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మోతె,7జూలై,(ప్రభాతవార్త):

ఎస్సీ వర్గీకరణ సామాజిక బాధ్యత అని ఎమ్మార్పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు మారపంగు రామంజయ్య మాదిగ, జిల్లపల్లి లెనిన్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కేవలం మాల మాదిగల మద్యన జరిగే పంచాయతీ కాదని, సుమారు 59 ఉప కులాలకు జరిగే న్యాయంపై మంద కృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారన్నారు. కేవలం మాదిగ ఉప కులాలకు పరిమితం కాకుండా సామాజిక అంశాల పట్ల బాధ్యతతో పని చేస్తున్న నిఖార్సైన నాయకుడని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పని చేయడం జరిగిందని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకం అమలు కృషి చేశారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విషయం ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన హామీ నెరవేరేవరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ,ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల నాయకులు జిల్లపల్లి శివకృష్ణ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పల్లెల లక్ష్మణ్, పిఎస్ రాము, జి.వెంకన్న, డి.నాని బాబు వెంకన్న, వీరాబాబు, గోవర్ధన్, స్కైలాబ్, తిరుమలేష్, గౌత ~మ్, జి. రాజు, యలెందర్, భారత్, సాయికృష్ణ, ఎల్లయ్య, చల్ల రవి, కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా రైతుల ఖాతాలో వేసి రైతులను ఆదుకోవాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి,**

**సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి**

తిరుమలగిరి సాగర్, జూలై 07, (ప్రభాతవార్త):

రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో వేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో రైతులకు రుతుపవనాలు ఆలస్యం కావడం వలన సరైన వర్షాలు లేక పంటలకు పెట్టుబడులు పెట్టడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే రైతు ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా పథకం ద్వారా నిధులను రైతుల ఖాతాలో వేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములకొండ పుల్లయ్య, సీపీఎం పార్టీ మండల కన్వీనర్ జటావత్



రవినాయక్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నల్లబెల్లి జగదీష్, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య, సోషల్ మీడియా కన్వీనర్ జటావత్ రవినాయక్, మండల కమిటీ సభ్యులు కొర్ర రాజునాయక్, లక్ష్మీకాంత్‌రెడ్డి, జటావత్ కుమార్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ పాలడుగు గ్రామానికి చెందిన కొంపెల్లి సోమయ్య అకాల మరణాన్ని చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని గుజ్జా సోమనర్సయ్య, బిమిరెడ్డి తిరుమలరెడ్డి, గుదే మధుసూదన్, కొంపల్లి గణేష్, అల్లా శివప్రసాద్, గునగంటి అలందర్ గౌడ్, కొంపెల్లి నర్సయ్య, చంద్రమౌళి, కొంపెల్లి రమేష్, కొంపెల్లి ఏడుకొండలు, కొంపెల్లి శంకర్, రాంపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

వేములపల్లి (ప్రభాతవార్త):

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు, బీజేపీనేత శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ మాట్లాడుతూ.. శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ప్రతిబూత్‌లో తల్లి పేరున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలని పిలుపునివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు ఈట మహేష్, అలకుంట్ల మహేష్, బీజేవైఎం నాయకులు మేడి నవీన్, మోదల అశోక్, సతీష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం

తిరుమలగిరి (ప్రభాతవార్త):





మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకల సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, టీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు, గొల్ల కురుమకుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కరాజు తిరుపతి, టీసీ సంఘం రాష్ట్ర ఎంప్లాయిస్ నాయకులు గాదరబోయిన లింగయ్య, జెరిపోతే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా సకాలంలో ఇవ్వాలి

నూతనకల్,7జూలై,(ప్రభాతవార్త):



రైతులకు రైతు భరోసా సకాలంలో ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉప్పుల వీరు యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై రైతులంతా పంటలు వేసి ఎరువుల పెట్టుబడి సాయం కోసం చూస్తున్నారని, పెట్టుబడి సాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా 15వేల రూపాయలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు బంధు డబ్బులు మే, జూన్ నెలలోనే రైతుల ఖాతాలో జమచేసిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ కొత్తగా రైతు భరోసా పథకానికి నియమ నిబంధనలు ఇప్పటివరకు ప్రకటించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. త్వరితగతిన రైతు భరోసాను అందించి ఆగష్టులోను రైతు రుణమాఫీ 2లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ

## మండల పార్టీ అధ్యక్షుడు నాగంసుదాకర్‌రెడ్డి

నూతనకల్,7జూలై,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేద ,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్, త్వరలో రైతు రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గెలిచిన పది సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా తుంగతుర్తి నియోజకవర్గాన్ని అంధకారంలోకి నెట్టివేశారన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఎమ్మెల్యే మందుల సామేల్‌మీద విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మరోసారి వారిపై విమర్శలు చేస్తే తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు సహించబోరని హెచ్చరించారు.

# రాజాపేటలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ శ్రీకాంత్, మంద భాను, ఇంజ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: ఎంఆర్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యులు మంద శంకర్ మాదిగ పాల్గొని, మాట్లాడుతూ.. ఎక్కడ అన్యాయం జరిగిన నేనున్నా అంటూ మంద కృష్ణ మాదిగ ప్రత్యక్షమై వారికి అండగా ఉండడం జరుగుతుంది. ఇలాంటి మహా నాయకుడు అభినవ అంబేద్కర్ వెంట నడుస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్, ఉప కులాలకు 30 సంవత్సరాల నుంచి తోడుగా నడుస్తున్నటువంటి ప్రతి ఒక్క దండోరా కార్యకర్తకి, ఎంఆర్పీఎస్‌కి సహకరిస్తున్నటువంటి ఉపకులాలైనటువంటి ప్రతి ఒక్కరికి దండోరా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్, సీనియర్ నాయకులు బిక్షపతి, నాయకులు గోపి నాగరాజు, మటూరి నవీన్, వద్దిగాళ్ల రాజు, బూడిద నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మందోజు సురేష్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదగిరిగుట్ట పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా సీనియర్ కార్యకర్త మందోజు సురేష్‌ని నియమించడం జరిగిందని పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ తెలిపారు. చాలా ఏళ్లుగా నిస్వార్థం గా పార్టీ కోసం సేవ చేస్తూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్నందుకు నరేష్‌ని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మందోజు నరేష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా నియమించినందుకు పట్టణంలో బీసీ కులాల అభ్యున్నతి కోసం తనవంతు పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బండారపు మల్లేష్, దొమ్మట ప్రభాకర్, కొన్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడ మాసం తొలి బోనం సమర్పించిన కుమ్మరి సంఘం

## -మట్టి కుండలోనే బోనం సమర్పించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: ఆషాడ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గ్రామదేవతలకు ఆదివారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించారు. ఆజాద్ రోడ్, హనుమాన్ వాడ, బాహర్ పేట్‌లోని పోచమ్మ తల్లి, పోచమ్మ వాడలోని నల్ల పోచమ్మ తల్లి, గాంధీనగర్‌లోని మైసమ్మ, నల్ల పోచమ్మ, కిసాన్ నగర్‌లోని పెద్దమ్మ దేవతలకు ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడుతూ.. ఆషాడ మాసం ప్రారంభం సందర్భంగా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలోనే తొలి బోనం సమర్పించే ఆనవాయితీ ఉందని, ఇందులో భాగంగానే ఆదివారం బోనం సమర్పించడం జరిగిందన్నారు. గ్రామ దేవతలు భువనగిరి ప్రజలను ఆయురారోగ్యాలతో ఉంచాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు మాయ దశరథ, రత్నపురం బలరాం, వడిచెర్ల కృష్ణ, కైరం కొండ వెంకటేష్, పచ్చల హేమలత జగన్మోహన్, కుమ్మరి సంఘం అధ్యక్షుడు తాడూరి అంజయ్య మేస్త్రి, కార్యదర్శి తాడూరి బాల్ శంకర్, కోశాధికారి తాడూరి కుమార్, గౌరవాధ్యక్షులు తాడూరి కిష్టయ్య, మాజీ కౌన్సిలర్లు తాడూరి బిక్షపతి, తాడూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## సీతా భవాని పండుగ జరుపుకుందాం

తుర్కపల్లి ప్రభాతవార్త: బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా పూజించుకునే సిత్లా భవాని(దాటుడ) పండుగను వేరువేరు తేదీలో కాకుండా అందరూ ఒకేసారి ఈ నెల 9న మంగళవారం జరుపుకొని బంజర జాతి యొక్క ఐక్యతను చాటుదామని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ పిలుపునిచ్చారు.



# గోల్కొండకోట తొలిబోనానికి తరలిన కుమ్మరులు

తుర్కపల్లి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఆషాడమాసంలో మొదలయ్యే బోనాల పండుగలో కుమ్మర్ల మొదటి బోనాల పండుగ నిర్వహించే కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం కుమ్మర సంఘం ఆధ్వర్యంలో బయలుదేరిన కుమ్మరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల సంఘం అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య మాట్లాడుతూ.. గోల్కొండలో ప్రతియేటా నిర్వహించే బోనాల ఉత్సవాల్లో కుమ్మర్ల కుల సంఘాల ఆధ్వర్యంలో జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని, కుమ్మర్ల తొలిబోనంతో రాష్ట్ర వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్లు జీవిలకపల్లి ఆంజనేయులు, దేవరుప్పుల మల్లేష్, కుమ్మర సంఘం నాయకులు ఉపాధ్యక్షులు రేణికుంట భాస్కర్, ఇంద్రపాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, గౌరవ అధ్యక్షుడు దేవరుప్పుల బాలయ్య, కోశాధికారి జాగిల్లపురం సతీష్, యూత్ అధ్యక్షుడు తీగుళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి గుడిశెల నర్సింలు సాయం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఎర్రోళ్ల వెంకటయ్య చనిపోగా ఆదివారం గొడిశెల నర్సింలు రూ.5వేలు ఆర్థిక సహాయం చేసారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.



## తీవ్రంగా గాయపడిన పేద కుటుంబానికి సాయం

రాజాపేట ప్రభాతవార్త: ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన తల్లపల్లి వెంకటేష్(కొత్తకాలని, రాజాపేట గ్రామం) ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆదివారం నిరుపేద తల్లపల్లి వెంకటేష్ కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రాజాపేట గ్రామ, రాజాపేట మండల ప్రజల సహకారంతో రూ.16,190 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఊట్కూరి అశోక్, సట్టు తిరుమలేష, దాచేపల్లి రాజు, ఎర్రగోకుల జశ్వంత్, చిగుళ్ల బీరయ్య, దిడ్డి సత్య నారాయణ, కోయ మధు, మేక సిద్దులు, రాంగోళ్ళ శ్రీనివాస్, బిల్లకూరు నరసయ్య, పెద్దోళ్ల కరుణాకర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. దాతల నుంచి నిధులు సేకరించిన కోయ మధును పలువురు అభినందించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట ప్రభాతవార్త: మండలంలోని సోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-2007 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబ స్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు. గురువులు, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, వంశీకృష్ణ, ప్రభాకర్, రెడ్డి, శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సేవలో ముందుండే కోయ మధు అభినందనీయుడు

రాజాపేట ప్రభాతవార్త: భారతీయ జనతా యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి, జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆర్గనైజేషన్ మెంబర్, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, సేవా భావంతో పార్టీలకతీతంగా, మతాలకతీతంగా, కులాలకు అతీతంగా ముందుకు నడిచే సేవా స్వభావి కోయ మధు అని పలువురు అన్నారు. ఆదివారం పుట్టినరోజు వేడుకలు రాజాపేట బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపి సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ, మండల నాయకులు జెన్న సిద్దులు, సాధనబోయిన శంకర్, శ్రీహరి, నాగపురి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, సోమలింగం గుప్తా తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎంసీ వాళ్లు చేస్తున్న దాడులను అరికట్టాలి



మోత్కూర్ ప్రభాతవార్త:

సుశ్రుత గ్రామీణ వైద్యుల మోత్కూర్ మండల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ హాజరై, మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎంసీ వాళ్లు చేస్తున్న దాడులను అరికట్టాలని ముఖ్యమంత్రితో విన్నవించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించిన కూడా తెలంగాహ మెడికల్ కౌన్సిలర్, డిఎంహెచ్ఓ ఆర్ఎంపీలపైన దాడులు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ, ప్రజాప్రతినిధులు ఆర్ఎంపీపై దాడులను ఆపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో ఆర్ఎంపీ పీఎంపీలకు గుర్తింపు కార్డు ఇస్తానని వాగ్దానం చేయడం జరిగిందని, వాళ్ల వాగ్దానం నెరవేర్చుకోవాలని సభాముఖంగా కోరారు. ఈ సమావేశంలో నూతన బాడిని కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గనగాని నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్, గౌరవ అధ్యక్షులు యాదవ రెడ్డి రఘువరన్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గన సెక్రెటరీ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి సుధాకర్, జిల్లా ఈసీ మెంబర్లు గణేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని పైచదువులకై కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీకి చెందిన నిరుపేద పసునూరి సోనీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా తన కాలేజీ ఫీజులకై గత సంవత్సరం ఎన్నో ఇబ్బందులు పడ్డానని, తన చదువులకై ఆర్థికంగా సహకరించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డిని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి తను రూ.5వేలు, బాలాజీ జిన్నింగ్ మిల్ ప్రొపరేటర్ అగమాటి రాంరెడ్డి రూ.10వేలు, సోమేశ్వర ఆర్ఎంసీ ప్లాంట్ యాజమాన్య సభ్యుడు బిట్ల బాబు రూ.10వేలు, రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లింగాల జైపాల్ రెడ్డి రూ.5వేలు అందించి నిరుపేద విద్యార్థిని చదువుకై సహకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఏథుల్లా సుధీర్ రెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు పైళ్ల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహా, మైనార్టీ నాయకుడు ఎండీ.సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులర్పించిన జర్నలిస్టులు

పెన్‌పహాడ్,7జులై,ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమ రవీం ్రలకు మండలానికి చెందిన మాదిగ జర్నలిస్టులు ఆదివ ారం ఘనంగా నివాళ ులర్పించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు వగ్గు సోమన్న మాదిగ మాట్లాడుతూ అమరులైన మాదిగ జర్నలిస్టుల ఆశయ సాధనకోసం కృషి చేయాలని కోరారు. మాదిగ జర్నలిస్టులకు ఇండ్లు , ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగలకు బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి ఇచ్చిన హామీ ప్రకారం వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకోసం పోరాడి అమరులైనవారిని గుర్తు చేసుకుంటూ వారికి జోహార్లు అర్పించారు. అనంతరం లోయర్ ట్యాంకుబండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మీసాల నాగయ్య, మచ్చ మహేష్, గంగారపు హరికృష్ణ, మామిడి సైదులు, కత్తి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా ఉంచాలి



-భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా కొనసాగించాలని, మూడు పంచాయతీలుగా విభజిస్తే భద్రాచలం తన అస్తిత్వాన్ని కోల్పోతుందని, భద్రాచలాన్ని మూడు పంచాయతీలుగా విభజించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీపీయంరాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం గ్రామపంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తూ చేసిన జీవోను రాష్ట్ర గవర్నర్ ఆమోదించడాన్ని తప్పుపట్టారు. దక్షిణ అయోధ్యగా పిలువబడుతున్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు పంచాయతీలుగా విభజిస్తే తన అస్తిత్వాన్ని కోల్పోతుందని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర విభజనలో భద్రాచలంకు ఆనుకుని ఉన్న ప్రాంతమంతా ఆంధ్రాలో కలవడంతో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని, పట్టణంలో సేకరించిన చెత్తను కూడా పారబోయడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని, స్మశాన వాటికను కూడా స్థలం లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలు చేస్తే పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని, అభివృద్ధికి ఆమడ దూరమవుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మూడు పంచాయతీల ప్రతిపాదనను ముందుకు తెచ్చిన సందర్భంగా ప్రజలందరూ ఆందోళన పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు అనివార్యంగా భద్రాచలం గ్రామపంచాయతీని ఒకే గ్రామపంచాయతీగా కొనసాగి స్తామని హామీలుగుప్పించాయని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభల్లో భద్రాచలం ఒకే గ్రామ పంచాయతీగా కొనసాగించేందుకు కృషి చేస్తామని ప్రకటించారని, నేడు మూడు పంచాయతీలుగా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలంను ఒకే గ్రామపంచాయతీగా కొనసాగించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా, వై.వెంకటరామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, భూపేంద్ర, జీ.లక్ష్మీకాంత్, నాయకులు బీజేఎల్‌పీ దాసు, ఎంవీఎన్ నారాయణ, జీ.నాగలక్ష్మి, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## నేడు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రెండవ మహాసభలు

-దుమ్ముగూడెం సీపీఐ అనుబంధ ఏఐకేఎస్ రెండవ మహాసభ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీపీఐ అనబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ దుమ్ముగూడెం మండలం నడికుడి గ్రామం వద్ద వివిఆర్ ఫంక్షన్‌లో సోమవారం జరగనుంది. ఈ మహాసభలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవ్వనున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలువురు నాయకులు హాజరవ్వనున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉపాధి హామీ పనిలో పనిచేస్తున్న కూలీల సమస్యలు చర్చించి ఈ మహాసభలో తీర్మానం చేయనున్నారు. ఏఐకేఎస్ జిల్లా రెండవ మహాసభలకు సీపీఐ సానుభూతి పరులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు రావులపల్లి రవికుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

చర్ల, ప్రభాతవార్త :

అశ్వారావుపేట పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీనివాస్‌ను కులం పేరుతో వేధిస్తూ, అగ్రవర్ణాల అహంకారం ప్రదర్శిస్తూ నిత్యం వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన వారిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఎడెల్లి గణపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 30న ఆత్మహత్యకు పాల్పడ్డ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతిచెందిన నేపథ్యంలో జాతీయ మాలమహానాడు కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చర్ల ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీనివాస్ కుటుంబానికి రూ.5కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, ఆయన భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని ఉద్యోగం నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు మోతుకూరి ప్రభాకర్, మండల అధ్యక్షుడు రుంజా రాజా, నాయకులు తోటమళ్ళ కృష్ణారావు, చినిగిరి సుధాకర్, కర్రి మోహన్‌రావు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ, మందక్రిష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడుదేవంగి రమణయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దేవంగి రామచంద్ర, రావులపల్లి ఈశ్వరమ్మ, మిరియాల ముసలమ్మ, గంటా నరసింహారావు, రాయల వెంకటేశ్వర్లు,కొమ్ము పాపయ్య, బూసిపాక జయమ్మ, కేసుపాక పుల్లమ్మ, కేసుపాక పుల్లయ్య పాల్గొన్నారు.



# సోలిడార్ పాఠశాల విద్యార్థులకు ఫ్రూట్స్ అందించిన డాక్టర్ ఆలంపల్లి కిరణ్

**కొండమల్లేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జోగ్య తండాలో ఉన్న సోలిడార్ తెలంగాణ స్కూల్ ఫర్ ది ఇయరింగ్ ఇంపైర్డ్‌లో ఆదివారం డాక్టర్ ఆలంపల్లి కిరణ్ కుమార్ డాక్టర్ సుధారాణి ముద్దుల కుమారుడు ఆలంపల్లి శ్రీరాజ్ 9వ జన్మదిన సందర్భంగా సుమారు 80మంది చెవిటి, మూగ విద్యార్థులకు స్నాక్స్, బనానా, ఫ్రూట్స్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి సురేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేసి 9వ జన్మదిన జరుపుకుంటున్న డాక్టర్ ఆలంపల్లి కిరణ్ కుమార్ డాక్టర్ సుధారాణిల ముద్దుల కుమారుడు శ్రీరాజ్‌కి శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలిపి చెవిటి, మూగ విద్యార్దుల సమక్షంలో శాలువా బోకేలతో వారిని ఘనంగా సనా ్మనించారు. అనంతరం డాక్టర్ ఆలంపల్లి కిరణ్ కుమార్ చెవిటి, మూగ విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ సమాజంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని మూగ చెవిటి అంధ విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగే విధంగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని పాఠశాల ఆధ్యాపక బృందానికి సూచించారు. చెవిటి మూగ విద్యార్థులకు చిన్న సహాయం కల్పించడానికి అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఆలంపల్లి ధనయ్య కరుణశ్రీ, శ్రీహాన్ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, వెంకటమ ్మ, కవిత రమ్య, విక్టోరియా రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో పాతిన ఫెన్సింగ్ కడ్డీలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తుంగతుర్తి, జూలై 7 ప్రభాతవార్త:**



తన వ్యవసాయ భూమిలో పాతిన హద్దు ఫెన్సి ంగ్ రాళ్లను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం చేయాలని తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన భిక్షం కోరారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 80/రు, 80/రూ3, 80/ఉ లో గల సుమారు మూడు ఎకరాల 8గుంటల భూమిని తుంగతుర్తి గ్రామానికి చెందిన వీరబోయిన మంజుల దగ్గర 2021 సంవత్స రంలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన భిక్షం అను నేను సూర్యాపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఆ రోజు నుండి నేటి వరకు సంబంధం లేని అన్నారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు నాపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇటి ట భూమిపై తాను కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకవచ్చి వ్యవసాయం చేస్తున్నాను. ఇట్టి భూమి విషయంపై కోర్టు పరధిలో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 9న తుది విచారణ ఉండగా శనివారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు నా వ్యవసాయ భూమిలో ఉన్న సుమారు 6లక్షల విలువ గల ఫెన్సి ంగ్ రాళ్లను ధ్వంసం చేశ్రారని ఇట్టి ఘటనపై పోలీస్ అధికారులు పూర్తి విచారణ చేపట్టి వారి నుండి నాకు ప్రాణహాని ఉన్నది కావున తనకు న్యాయం చేయాలని కోరారు.

## సీత్లా భవాని పండుగను జరుపుకుని జాతి ఐక్యతను కాపాడుదాం

**తుంగతుర్తి, జూలై 7 ప్రభాతవార్త:**



బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్లా భవాని(దాటుడు ) పండుగను వేరు వేరు తేదీలలో కాకుండా అందరం ఒకేసారి ఈనెల 9న మంగళవారం రోజు జరుపుకొని జాతి ఐక్యతను చాటుద ామని సూర్యా తండా మాజీ సర్పంచ్ మండల గిరిజన నాయకులు లకావత్ యాక్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకతని, గిరిజనుల కట్టు, బొట్టు వేషదారణ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు అతి పవిత్రమైనవి అని అన్నారు. ప్రతి సంవత్స రం ఈ మాసంలో వచ్చే నాలుగు మంగళ వారాలలో వేరువేరు దాటుడు పండుగ జరుపుకుంటారు. అయితే అలాకాకుండా ఇక నుంచి బంజారా గిరిజనులంతా ఒక్కటై శుక్లపక్షం(చాందిణీ రాత్) మొదటి మంగళవారం జరుపుకోవాలని కోరారు.

## రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చెయ్యాలి

### -రైతు సంఘం మండల కార్యదర్శి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్‌లో ఆదివారం రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతలో జమ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా, ఏక కాలంలో రుణమాఫీ చేసి, రైతులందరికీ వర్తింప చెయ్యాలని కోరారు.

## మాజీ పీసీసీ అధ్యక్షునికి శ్రద్ధాంజలి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వేషన్‌లో మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు యూత్ కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన దానబోయిన శేఖర్ అస్వస్థతకు గురవడంతో నల్గొండ రివర్స్ హాస్పిటల్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు డబ్బుల్లేక బాధపడుతున్నాడని తెలుసుకొని ఈ నిరుపేద కుటుంబానికి ఆదివారం నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు హాస్పిటల్ వెళ్లి భార్య అరుణకు రూ.20,200 సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్ణాటి నరేష్, పొట్టబత్తుల మధు, డిజె శ్రీను, పామనగుండ్ల ఉపేందర్, దోరేపల్లి అనిల్, పోలేగని రాజు ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫైండేషన్‌కు ధన్యవాదాలు తెలిపింది.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ఆపదలో మిత్రులు ఆర్థికసాయం

**నాగారం 07 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ జెట్టి వెంకన్న మరియు వారి కుటుంబంలోని ముగ్గురికి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలియగానే కలిసి చదువుకున్న 2000-2001 పదవ తరగతి మిత్రులు అంతా కలిసి హాస్పటల్ వద్దకు వెళ్లి ఆయనను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక లక్ష పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈదుల అరుణ్, ఆకుల ప్రవీణ్, ఈదుల రమేష్, తోట మహేష్, పోతులూరు చారి, సోనియా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సవార్ లచ్చమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

**తుంగతుర్తి, జూలై 7 ప్రభాతవార్త:**



తుంగతుర్తి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఆదివారం రోజున ఎసీ ్సల సవార్ లచ్చుమ్మ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో, మంచి పంటలు పండించుకొని లబ్ధి పొందాలని ప్రార్థించారు. అనంతరం పలువురు నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, రాంబాబు, పెండెం రామ్మూర్తి, ఓరిగంటి సత్యనారాయణ, చింతకుంట్ల వెంకన్న, బొంకురి సుమన్,రమేష్, నాగయ్య,రంజిత్, బొంకూరి జలంధర్, అక్కినపల్లి రాములు, శోభన్, వెంకన్న, కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పండ్లు అందజేత

**కొండమల్లేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:**

డాక్టర్ ఆలంపల్లి కిరణ్‌కుమార్ సుధారాణి దంపతుల కుమారుడు ఆలంపల్లి శ్రీరాజ్ తొమ్మిదవ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని జోగ్య తండా వద్ద గల సోలిడార్ తెలంగాణ బంధిరుల పాఠశాల విద్యార్థులకు ఆదివారం పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీరాజ్‌కు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి ధనయ్యకరుణ శ్రీ, వినోద్ కుమార్, వెంకటమ్మ కవిత,రమ్య, విక్టోరియ, రంగారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సిఐని బదిలి కాదు సస్పెండ్ చేయాలి

**- సిఐపై ఎస్సీ, ఎస్టీ అట్రిసిటి కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలి.**

**- డిజిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్**

*- వరంగల్ క్రైమ్, జులై 7, ప్రభాత వార్త :*

దళిత ఎస్.ఐ. శ్రీరాములు శ్రీను ను వేధించిన అశ్వారావుపేట సి.ఐ. జితేందర్ రెడ్డిని హైదరాబాద్ కు అటాచ్డ్ చేయండం కాదని సిఐని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ గత అయిదు నెలలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారా వుపేటలో దళిత ఎస్.ఐ. శ్రీరాములు శ్రీను విధులు నిర్వహి స్తున్నారు. స్టేషను ఎస్హెచ్ఓ అయిన జితేందర్ రెడ్డి అడుగడుగున ఎస్ఐ పై కుల వివక్షతను ప్రద ర్శించారని, ఆరుగురు కానిస్టేబుల్ను వసూలకు అవమా నపర్చాడన్నారు. అంతటితో ఆగకుండా తానే అవినీతి అక్రమాలు, వసూళ్ళకు పాల్పడుతు ఎస్ఐ పైన నే తప్పుడు అవినితి ఆరోపణలు చేయిస్తూ పత్రిక ప్రకటను ఇప్పించాడన్నారు. మానసికంగా కులం పేరుతో అవమానపరుస్తూ నిరంతరం వేధింపులు చరేస్తుండటంతో కొన్ని రోజులు సెలవు పై సైతం వెళ్లాడన్నారు. సిఐ వేధింపులపా ఎస్ఐ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సిఐ జితేందర్ రెడ్డిపై చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో రెచ్చిపోయిన సిఐ మరింత వేధింపులకు గురిచేశాడన్నారు. ఈ వేధింపులను తట్టుకోలేక తన స్వంత





జిల్లా కేంద్రమైన మహబూబ్బాద్కు జూన్ 30న రాత్రి చేరుకొని మార్కెట్లో పురుగుల మందు తాగి ఎస్.ఐ. శ్రీరాములు శ్రీను ఆత్మహత్య యత్నం చేసుకు న్నాడన్నారు. ప్రాణపాయ స్థితిలో ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. దళిత ఎస్ఐ ఆత్మహత్యకు కాకుడైన సిఐ జితేందర్ రెడ్డిని బదిలీ కాకుండా వెంటనే సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అత్యా చారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలి. ఎస్ఐ కి మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించాలి. పోలీస్ శాఖలో కుల వివక్ష పై అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీ పోలీస్ సిబ్బంది పై వేధిం పులను అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలి. ఎస్ఐ ఆత్మ హత్య యత్నంపై విచారణ జరపాలన్నారు. సి.ఐ. జితేందర్ రెడ్డి గతంలో అవినీతి, దొంగ నోట్ల కేసులో సస్పెండ్ అయిన విషయాన్ని పరిగణలోకి తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కాంద్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు మోరే అయి లయ్య, లింగాల రాజన్ బాబు, యం. సుదర్శన్, యుగేందర్, పాల్గొన్నారు.

## పోచమ్మ మైదాన్ ప్రధాన రోడ్డు ప్రాణాంతకం

**తాగునీటి పైపులైన్ లీకేజీతో రోడ్డు అస్తవ్యస్తం**

*పోచమ్మ మైదాన్, జులై 07, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి ప్రధాన పైపు లైన్లు వేసి దాదాపుగా 40 సంవత్సరాలు గడిచాయి. ప్రధాన రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్డు మధ్యలోనే ప్రధాన పైపులైన్ ఉండడం అవి పదే పదే లీకేజీలు కావడం మరమ్మతుల కోసం తవ్వడం వలన గుంతలతో రోడ్లు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఇటీవల వరంగల్ నగరంలోని పోచమ్మ మైదానంలో ప్రధాన పైపు లైను లీకేజీ కావడంతో వారం రోజులుగా నీటి సరఫరా నిలిపేశారు. నగర మేయర్ పరిశీలన, కార్పొరేటర్లు, సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సదరు గుత్తేదారు ఐదు రోజుల్లో పైపు లైను పనులను పూర్తి చేశారు. కాగా మరమ్మతులు చేసిన చోట పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో రోడ్డు అస్తవ్యస్థంగా, ప్రాణాంతకంగా మారిందని వాహనదారులు, స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేశారు సరే ప్రధాన కూడలి అయిన పోచమ్మ మైదాన్ జంక్షన్లోనే రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే స్మార్టు సిటీగా చెప్పుకునే నగరంలోని రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పనవసరం లేదని ప్రజలు మండి పడుతున్నారు.



**మరో మూడు చోట్ల లీకేజీలు**

దేశాయిపేట రోడ్డులో మరో మూడుచోట్ల 13వ డివిజన్ కార్పొరేటర్ ఇంటి ముందు, లేబర్ అడ్డా సమీపంలోని కూరగాయల దుకాణం ముందర అలాగే కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సమీపంలోని సిమెంట్ షాపు ముందు చాలా కాలంగా తాగునీటి ప్రధాన పైప్లైన్ లీకేజీ అవుతూ తాగునీరు వృధాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై స్థానికులు ఎన్ని సార్లు కార్పొరేటర్, అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే లేడని వాపోతున్నారు. ఇప్పటికైనా తాగునీటి పైపులైన్ లీకేజీలను గుర్తించి శాశ్వత మరమ్మతులు చేయడంతో పాట రోడ్లను పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.

# ఇంకెన్నాళ్ళు ఈ బురద రోడ్లతో కష్టాలు

**-పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ప్రజల ఆరోపణలు**

**-ప్రత్యేక అధికారుల పాలన పరేషాన్లో సమస్యలు**

**-రోడ్లు మరమ్మత్తులు ఇప్పట్లో లేనట్లేనా అనే సందేహాలు**

*మేడారం, ప్రభాతవార్త :*

ఇంకెన్నాళ్ళు ఈ బురద రోడ్లతో కష్టాలు అని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు. మండల పరిధిలోని ఏ ఊరికి వెళ్ళినా ఏముంది గర్వకారణం.. చెప్పుకునేందుకు అనే విధంగా రోడ్లు ఉన్నాయి. రోజుకో గ్రామంలో వర్షం కురు స్తుంది. ఆ నీళ్ళన్ని రోడ్లపై నిలుస్తున్నాయి. బురదమయంగా మారు తున్నాయి. సాయంత్రం పాఠశాల విడవగానే విద్యార్థులు పుస్తకాల బరువుతో ఇండ్లకు వెళ్తుంటారు. ఈ బురద రోడ్లపై వెళితే ... జారి పడుతున్నారు. కాళ్ళకు చేతులకు గాయాలు అవుతున్నాయి. పల్లె ప్రగతి చేస్తామన్న ప్రభుత్వం పట్టించుకోలేదా ..? లేక అధికారులు నిర్లక్ష్యంగా వదిలివేస్తున్నారా అనేది ప్రశ్నార్ధకంగా మిగిలింది అంటున్నారు. అదికారులైతే ప్రజా సమస్యలను నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారు. వర్షం కురిస్తే



రోడ్లన్ని బురదమయమే అవుతున్నాయి. పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ... ప్రత్యేకాధికారుల పాలన అనేది కనుమరుగు అవుతుందని అంటున్నారు. ఈ పాలన ప్రజలను పరేషాన్ చేస్తుంది. నీళ్ళన్ని ఏమైనా సమస్యలు చెపితే చేస్తారేమో అను కున్నాం .. గ్రామ సభలకు వెళ్ళిన ప్రజలు వాపోతున్నారు. ఇంకా అధ్వా నమైంది అని అంటున్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు బురదతో కూడుకుని అపరిశుభ్రంగా ఉన్నాయి. పాఠశాలకు వెళ్ళిన విద్యార్థులు ఈ బురదలో నుంచే ఇబ్బందులు పడుతూ కాలినడకన వెళ్తున్నారు. ఇవేమి రోడ్లని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు చెవిన పెట్టరు .. ప్రజాప్రతినిధులైతే సమస్యలు గాలికి వదిలేశారు. అధికారులు అంతకంటే ఎక్కువగానే ఉన్నారు. ప్రత్యేకాధికారులు మాత్రం గ్రామానికి ఒకరు వంతున ప్రభుత్వం కేటాయించింది. ఇలా వెళ్ళి .. అలా వస్తున్నారు. మారుమూల గ్రామాలకు ఈ అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు.



## హైవేపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

*జనగామ టౌన్, జూలై 7 ప్రభాతవార్త :*



హైదరాబాద్-వరంగల్ హైవేరోడ్డుపై కల్వర్టువద్ద కుంగిపోయి గుంత ఏర్పడి రెండేళ్లు అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించు కోవడం లేదని సీపీఎం పార్టీ నాయకులు అన్నారు. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు గుంతను పరిశీలించారు. ఈసంద ర్భంగా సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ అనునిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డుకౌన్సిలర్లు ఈ రోడ్డునుంచి వసూనత పోతూ ఉంటారు కానీ ప్రమాదకరంగా ఏర్పడిన గుంతను మాత్రం పట్టించుకోవడం లేదని, ఈ గుంత వలన అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. మున్సిపల్ చైర్మన్ జనగామను అభివృద్ధి చేస్తారనుకుంటే ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా చైర్మన్ జనగామ పట్టణంపై ఉన్న నిర్లక్ష్యం వీడి పట్టణాన్ని సంద ర్శించి అభివృద్ధిలో ముందుభాగంలో ఉండాలని అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే సీపీఎం పార్టీ ఆధ్వ ర్యంలో ప్రజలను సమీకరించి ఆర్ అండ్ బి కార్యాలయం గానీ మున్సి పల్ కార్యాలయం గానీ ముట్టడిస్తామని వారు ఈసందర్భంగా హెచ్చ రించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోపి, పట్టణ కమిటీ సభ్యులు వెంకటమల్లయ్య, పి.లలిత, నాయకులు పి.శ్రీకాంత్, ఉపేందర్, హరీష్, సంపత్, గణేష్ పాల్గొన్నారు.

## అజర ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జులై 7, ప్రభాతవార్త*



పట్టణంలోని వరంగల్ రోడ్డులో అజర అనే నూతన ప్రైవేటు ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు సేవా దృక్పథంతో రోగులకు సేవలందించాలన్నారు. వ్యాపార దృష్టి రాకుండా ప్రైవేటు వైద్యుల్లో కూడా కొంత మానవత దృక్పథం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేట ప్రాంతం ఆరోగ్య హబ్గా తయారవుతుందని అటు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతో ప్రజల ఆరోగ్యాలు క్షేమంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

*పోచమ్మ మైదాన్, జులై 07, ప్రభాతవార్త*

జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు.

# సాగదీతలు ఇంకెన్నాళ్ళు...

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా గత నెల 15 నుంచి 28 వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టిన కొంతమంది తహసిల్దార్‌లు ధరణి సమస్యల పరిష్కారం వైపు మొగ్గు చూపకుండా కేవలం రిజిస్ట్రేషన్‌ల వైపే మొగ్గు చూపుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. 33 రకాల మ్యాడుల్స్ ద్వారా అనేక సమస్యల పరిష్కారానికి రైతులు ధరఖాస్తులు పెట్టుకుని నేటికి మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రానికి తిరుగుతున్నారే తప్ప వారి సమస్య పరిష్కారానికి ఫలితం లభించడం లేదు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత జూన్ 9 నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్ 10న నిర్వహించిన ప్రజావాణిలో 40 ధరఖాస్తులు వస్తే అందులో 30 రెవెన్యూ సమస్యలే, జూన్ 24న నిర్వహించిన ప్రజావాణిలో 96 ఫిర్యాదులు వస్తే అందులో 73 రెవెన్యూనే. జూలై 01న నిర్వహించిన ప్రజావాణిలో 82 ధరఖాస్తులు వస్తే అందులో 51 రెవెన్యూ సమస్యలే రావడం గమనార్హం. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాలతో ధరణి సమస్యలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో నేరుగా తహసిల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత నెల 13న బొమ్మలరామారం, బీబీ నగర్, 19న చౌటుప్పల్, 27న మోత్కూరు, 28న పోచంపల్లి, జూలై 1న ఆత్మకూరు, 3న ఆలేరు, 5న రామన్నపేట, శనివారం తుర్కపల్లి మండలాల్లోని తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి భూ సమస్యలపై ఆరా తీసి సమస్యలను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలోని అధికారులు మాత్రం సమస్యలు పరిష్కరించాలనే ఆలోచనపై దృష్టి సారించని వాతావరణం కొన్ని మండలాల్లో కనిపిస్తుంది. జిల్లా పరిధిలో 17 మండలాలు ఉండగా .. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కొంతమంది తహసిల్దార్‌లు రైతుల సమస్యలను పరిష్కరించడమే తమ ముందు ఉన్న ఎజెండా అంటూ ముందుకు కదులుతున్నారు. కొంతమంది తహసిల్దార్‌లు మాత్రం రాజకీయ నేతల ఒత్తిళ్లతోనే కొన్ని భూ సమస్యల పరిష్కారాన్ని పరిష్కరించలేకపోతున్నట్లు కొన్ని మండలాల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలెక్టర్ సుడిగాలి పర్యటన చేసి భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్న సమస్యలను పరిష్కారంకు కార్యాచరణ రూపొందించకపోతుండడంతో అనేక మండలాల్లో అధికారుల వద్దనే ధరణి ఫైళ్ళు మూలుగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపే తహసిల్దార్‌లపై జిల్లా కలెక్టర్ కొరడా ఝులిపిస్తే తప్ప ధరని సమస్యలు ఇప్పట్లో పరిష్కారం అయ్యే మార్గాలు కనిపించడం లేదన్న వాతావరణం యాదాద్రి జిల్లాలో స్పష్టంగా కనిపిస్తుంది.





# బదిలీల హడావుడి షురూ

మొదటి పేజీ తరువాయి

అందుకు అనుగుణంగా ఉద్యోగులు బదిలీలకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఆయా శాఖలకు మార్గదర్శకాలను పంపడంతో అధికారులు అర్హుల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఈనెల 8న ఖాళీలను ప్రకటించనున్నారు. అదేవిధంగా బదిలీ అయ్యే వారి వివరాలను కూడా ప్రదర్శించనున్నారు. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులను చేసుకోవచ్చు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నాయకులను సైతం 2012లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తప్పనిసరిగా బదిలీ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. దీంతో అధికారులు అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించారు. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారము 2024 జూన్ 30 నాటికి ఒకే చోట రెండేళ్ల సర్వీసు పూర్తి కాని వారికి బదిలీ చేయకూడదని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన వారు మాత్రమే దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. 2024 జూన్ 30 నాటికి నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారు తప్పనిసరిగా బదిలీ అవుతారు. 2025 జూన్ 30లోగా పదవీ విరమణ పొందే ఉద్యోగులు, ఒకే చోట నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసిన బదిలీ చేయరు. పదవి విరమణకు సర్వీసు దగ్గరగా ఉండటంతో వారిని బదిలీ చేయకూడదని మార్గదర్శకాలలో పేర్కొన్నారు. ఒక్కొక్క ప్రభుత్వ శాఖలో ఉన్న పోస్టులలో 40 శాతానికి మించి ఉద్యోగులను బదిలీ చేయకూడదు. బదిలీలకు దరఖాస్తులు చేసుకునే వారు వరుస క్రమంలో ఐదు ప్రాంతాల పేర్లు సూచించుకోవాల్సి ఉంటుంది. ఒకే స్థానాన్ని ఎక్కువ మంది ఉద్యోగులు కోరితే ఏడు రకాల నిబంధనల ప్రకారము ప్రాధాన్యత కల్పిస్తారు. సదరు నిబంధనలు మార్గదర్శఖాల్లో పేర్కొన్నారు. ఉద్యోగులు బదిలీల్లో భాగంగా కోరిన స్థానం దక్కితే బదిలీ రవాణా అలవెన్సుకు అనర్హులు. ఏ ఏ ఉద్యోగి ఎన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు వివరాలను నేడు ప్రకటించనున్నారు. ఈనెల 9 నుంచి 12 వరకు ప్రాధాన్యత క్రమంలో ఐదు ప్రాంతాల పేర్లను పేర్కొంటూ ఆప్షన్ ఇవ్వాలి. ఉద్యోగులు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం బదిలీలకు అర్హులైన వారి జాబితాలను ఈనెల 13 నుంచి 18 లోపు ఆయా శాఖల అధికారులు తయారు చేస్తారు. ఈనెల 25లోపు బదిలీల ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 40 శాతం మంది ఉద్యోగులను మాత్రమే బదిలీ చేయనున్నారు. ఆన్లైన్ వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ విధానంలో బదిలీలు చేస్తారు. బదిలీల్లో ఆరు శాఖలకు మినహాయింపు ఇచ్చారు. మార్గదర్శకాలు ఆరు శాఖలకకు వర్తించవని పేర్కొన్నారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రవాణా, విద్య, అటవీ, పోలీసు శాఖలకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా ఐదు సంవత్సరాలు ఒక చోట పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయాలి కానీ 2018 నుంచి సాధారణ బదిలీలు లేకపోవడంతో ప్రస్తుతము 90 శాతం మంది నాలుగేళ్లకు మించి ఒకేచోట పనిచేస్తున్నందున వారంతా బదిలీలకు అర్హులయ్యారు. బదిలీలు నాలుగేళ్లకు తగ్గించడంతో బదిలీలు అయ్యే ఉద్యోగుల సంఖ్య పెరగనుంది. 40 శాతం మంది ఉద్యోగులను ఆయా శాఖల్లో ఏ విధంగా బదిలీ చేయాలో అధికారులు నిర్ణయం తీసుకుంటారు. బదిలీల నిర్వహణకు ఒక్కొక్క శాఖలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. రాష్ట్రస్థాయి, మల్టీ జోన్, జోనల్ స్థాయి ఉద్యోగుల ఆయా శాఖల ముఖ్య కార్యదర్శి, అదనపు కార్యదర్శి, జాయింట్ డైరెక్టర్, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా శాఖ అధికారులు సభ్యులుగా కమిటీల్లో ఉంటారు. బదిలీల ప్రక్రియను పూర్తి చేసే బాధ్యతను చేపడుతారు. ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు బదిలీల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. మార్గదర్శకాలను ఉల్లంఘించకుండా పారదర్శకంగా బదిలీలు జరిగేలా చర్యలు తీసుకుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు ఉద్యోగుల బదిలీల వివరాలను సేకరించారు. నేటి నుండి ఈనెల 25లోపు ప్రక్రియను పూర్తి చేసేలా కార్యాచరణను రూపొందించారు. ప్రభుత్వము ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను ప్రారంభించి పూర్తిగా వివరించారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేశారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించేలా కృషిచేస్తాం

## నకిరెకంటి మొగులయ్య

రామన్నపేట, జూలై7 ప్రభాతవార్త

సంబంధిత అధికారులతో చర్చించి హాస్టల్ విద్యార్థుల సమస్యల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని బి.జె.పి ఎస్సీ సెల్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నోటు పుస్తకాలు, బోజనం, దుస్తులు అదికారులు సకాలంలో అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమకు స్పోర్ట్స్ మెటీరియల్ కావాలని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న 62రూపాయల సబ్బుల బిల్లును వెంటనే కనీసం నెలకు 250రూపాయల వరకు పెంచిఇవ్వాలని విద్యార్థులు మొగులయ్యను కోరగా అదికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని వారికి భరోసాను కల్పించారు. జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, జిల్లా ఇంచార్జ్ మాస శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల స్వామి, బి.జె.పి సీనియర్ నాయకులు గురుకు సైదులు, ముగ్గు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అంతా నా ఇష్టమే... ప్రశ్నిస్తే దాడులే





మొదటి పేజీ తరువాయి

దర్జాగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కబ్జా చేసి చుట్టూ ఫెన్సింగ్ వేసుకుని తాళం వేసుకున్నాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నాడు. గ్రామంలో మిషన్ భగీరథ సిబ్బందికి,గ్రామ కార్యదర్శికి ,పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆయన ఆగడాలు ఆగడంలేదు. ఇష్టానుసారం చేయడమే కాకుండా మిషన్ భగీరథ సిబ్బందిని మంచినీరు పెట్టనీవ్వకుండా తాళం వేసుకుని యదేచ్ఛగా తిరుగుతున్నాడు. రెవెన్యూ ,మిషన్ భగీరథ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ఎక్కడో కాదు మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామపంచాయతీ పరిధిలో జరగుతున్న వింత వికృతి. గత ప్రభుత్వం గ్రామంలోని ప్రజల దాహార్తిని తీర్చడంకోసం ఊరు పక్కనే ఉన్న గ్రామకంఠం భూమిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాకు నిర్మాణం చేశారు. ఈ ట్యాంకు ఊళ్లో సగం గ్రామ ప్రజలకు మంచినీరు అందిస్తుంది. ప్రస్తుతం ఈ వాటర్ ట్యాంకు చుట్టూ ఫెన్సింగ్ వేసి తాళం వేసుకొని పత్తి, ఈత చెట్లను పెంచుతున్నాడు. అదేనీరుతో చెట్లను సాగు చేస్తున్నాడు. ఇదేమిటని మిషన్ భగీరథ సిబ్బంది అడిగితే అంతా నా ఇష్టం .. ఈ వాటర్ ట్యాంక్ నాది, నా భూమిలో ఉంది అంటూ సమాధానం చెప్పారు. నాకు నచ్చినప్పుడు తాళం ఇస్తాను ఊళ్లోకి మంచినీళ్ల పెట్టకోమని ఆదేశించాడు. గత వారం రోజులుగా ఊర్లోకి మంచినీరు రాకపోవడంతో వాటర్ ట్యాంక్ పక్కనే ఉన్న ఓ గ్రామస్తురాలు కబ్జాదారుడిని ప్రశ్నించింది. దీంతో మహిళ అని అలుసుగా తీసుకొని దాడికి దిగి అన్యాయంగా ఆమె మెడలో మంగళసూత్రం తెంపి గాయపరిచాడు. ఈ విషయమై మునుగోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టి కబ్జాదారునుండి మంచినీటి ట్యాంకుకు శరణ్యం కల్పించి గ్రామంలోని ప్రజలకు మంచ్చినీరు అందించాలని ఉన్నతాధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# వరినారుమడులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం

కేతేపల్లి, జులై 07, ప్రభాతవార్త:

కేతేపల్లి మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న వరి నారు మడులను మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా నారు మడిలో సరైన జాగ్రత్తలు పాటిస్తే నాణ్యమైన నారు సిద్ధమౌతుందని రైతులకు తెలియజేయటం జరిగింది. వరి నారుమడి ఆరోగ్యవంతమైన నారు పెంచటానికి 10 నుండి 12 రోజుల వ్యవధిలో 3 దఫాలుగా దమ్ముచేసి చదును చేయాలి. నీరుపెట్టడానికి, తీయటానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలి. రెండు గుంటల నారుమడికి 2కిలోల నత్రజని (కిలో విత్తనం చల్లేముందు, మరోకిలో విత్తిన 12 నుండి 14 రోజులకు ) 1కిలో బాస్వరం మరియు 1కిలో పోటాష్ నిచ్చే ఎరువులు దుక్కిలో వేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరం రెట్టింపు చేయాలి. మొలక కట్టిన విత్తనాన్ని గుంటకు 12కిలోల చొప్పున చల్లుకోవాలి. నారు ఒక ఆకు పూర్తిగా పురి విచ్చుకునే వరకు ఆరు తడులు ఇచ్చి తర్వాత పలుచగా నీరు నిలకట్టాలి. జింకు లోపాన్ని గుర్తిస్తే లీటర్ నీటికి 2గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణన్ని పిచికారి చేయాలి. ఈ క్షేత్ర పర్యటనలో ఏఓ పురుషోత్తం, రైతులు పార్వతలు, హరీష్, సంజీవ, వెంకట్రాములు పాల్గొన్నారు.

